జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

బహుజనుని స్వరం
మాస్టర్ కీ TV
Master Key TV
Master Key TV

సంపుటి 4 సంచిక 285 హైదరాబాద్, ఆగష్టు 05 గురువారం 2021 8 పేజీలు వెల : 5.00

# వాసాలమర్రిలో కేసీఆర్ వరాల జల్లు

యాదాద్రి భువనగిరి ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి:: ఈ ప్రపంచం మొత్తం మీద జరిగిన కొన్ని దుర్మార్గాలు, పనికిరాని విషయాలతో మన దేశమే కాదు, యావత్ ప్రపంచంలోని కొన్ని కోట్ల మంది బాధలో ఉన్నారు. భారత్‌లో నిర్లక్ష్యానికి, అణచివేతకు, వివక్షకు గురైన జాతి దళితజాతి. అలాంటి దళితుల్లో ఐకమత్యం రావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. వాసాలమర్రిలోని 76 దళిత కుటుంబాలకు దళిత బంధు పథకాన్ని అమలు చేస్తున్నాం. రేపట్నుంచే దళితుల చేతుల్లో రూ. 10 లక్షల చొప్పున డబ్బులు ఉంటాయని సీఎం స్పష్టం చేశారు. వాసాలమర్రి గ్రామానికి దళిత బంధు కోసం రూ. 7.60 కోట్లు తక్షణమే మంజూరు చేస్తున్నానని సీఎం ప్రకటించారు. దళిత బంధు నిధులను ఒకే విడుతలో పంపిణీ చేస్తామన్నారు. ఆలేరు నియోజకవర్గంలో రూ. 30 కోట్లతో దళిత రక్షణ నిధి ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. వాసాలమర్రి పర్యటనలో సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం కేసీఆర్ ప్రసంగించారు. ఇప్పటికీ ఏ ఊరికి, జిల్లాకు పోయినా.. ఆ ఊరి సెంటర్లో నిలబడి.. నిరుపేదలు ఎవరని అడిగితే దళితులే అని చెబుతారు.

## 76 దళిత కుటుంబాలకు దళిత బంధు..

కొందరు మహాత్ములు ప్రయత్నాలు చేశారు. అలా గొప్ప వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్.. ఈ ప్రజలకు అన్యాయం జరుగుతుందని చెప్పి.. అనేకమైన పోరాటాలు చేశారు. అంబేద్కర్ పోరాటం వల్ల రాజకీయంగా, చదువుకునేందుకు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు వచ్చాయి. ఆయన దళితులకు మార్గం చూపించారు.. కానీ పూర్తిస్థాయిలో జరగలేదు. దళితులు పేదరికంలో ఉన్నారనేది నిజం. దళితులు రోజు చెమటోడ్చినప్పటికీ.. ఎందుకు పేదరికంలో ఉండాల్సి వచ్చింది? అయితే ప్రభుత్వాలు సరైన పంథాలో వెళ్లకపోవడం. వారి కోసం ప్రవేశపెట్టిన పథకాలను ఆ వర్గాల్లోకి తీసుకోకపోవడం వల్ల దళితులు పేదరికంలోనే ఉన్నారు. దళిత బంధు డబ్బులతో ఇష్టమొచ్చిన వ్యాపారం పద్ధతిగా చేసుకోవాలని సీఎం సూచించారు.

**దళితుల్లో ఐకమత్యం రావాలి..**

ప్రభుత్వం ఏమన్న సాయం చేసినప్పుడు.. ఆరునూరైనా సరే ఏ పథకం కూడా నీరుగారి పోవద్దు. పట్టుబట్టి చాలా గట్టిగా మొండి పట్టుదలతో పైకి రావాలి. దళిత వాడల్లో బాగా ఐకమత్యం రావాలి. అందరూ ఒకటిగా ఉండి.. పోలీసు కేసులకు దూరంగా ఉండాలి. కేసులను రద్దు చేసుకుని, ప్రేమ భావంతో మెలగాలి. ఒక నియోజకవర్గం(హుజురాబాద్) మొత్తం తీసుకుని దళితబంధును అమలు చేస్తున్నాం అని సీఎం కేసీఆర్ తెలిపారు.

**దళితులకు ప్రభుత్వ మిగులు భూమి**

ఈ ఊర్లో గవర్నమెంట్ స్థలం 612 ఎకరాల భూమి ఉంది. దళితుల వద్ద చాలా తక్కువ స్థలం ఉంది. కబ్జా పెట్టిన భూములపై విచారణ జరిపించాం.

(మిగతా 2లో..)

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పీవీ సింధుకు ఘన స్వాగతం

హైదరాబాద్, ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి:టోక్యో-2020 ఒలింపిక్స్‌లో మహిళల బ్యాడ్మింటన్ విభాగంలో తెలుగుతేజం పీవీ సింధు కాంస్య పతకం సాధించి మువ్వన్నెల జెండాను రెపరెపలాడించిన సంగతి తెలిసిందే. మంగళవారం ఢిల్లీ చేరుకున్న పీవీ సింధు అక్కడి నుంచి బుధవారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సింధుకు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, హైదరాబాద్, సైబరాబాద్ సీపీలు, అధికారులు ఘన స్వాగతం పలికారు. సింధు రాకతో ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. ఎయిర్‌పోర్టు నుంచి ఆమె నేరుగా ఫిలింనగర్‌లోని తన నివాసానికి వెళ్లనున్నారు. 2016 రియో ఒలింపిక్స్‌లో రజతం సాధించిన అనంతరం ఇప్పుడు టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకాన్ని సొంతం చేసుకొని వరుసగా రెండో ఒలింపిక్స్‌లోనూ ఈ ఘట్టాన్ని ఆవిష్కరించిన రెండో భారత ప్లేయర్‌గా, తొలి మహిళగా సింధు చరిత్ర సృష్టించింది. ఇక మంగళవారం ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో పీవీ సింధుకు అభిమానుల నుంచి ఘన స్వాగతం లభించిన సంగతి కూడా తెలిసిందే.

## ఖైరతాబాద్ చౌరస్తా.. కదులుతున్న కారులో మంటలు

హైదరాబాద్, ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: ఖైరతాబాద్ చౌరస్తా వద్ద బుధవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. వేగంగా వెళ్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో తక్షణమే అప్రమత్తమైన డ్రైవర్ కారును ఆపి బయటకు దిగేశాడు. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే కారు పూర్తిగా కాలిపోయింది. కారు ఇంజిన్‌లో విద్యుత్ షాక్ వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని భావిస్తున్నారు. కాగా ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆరుగురు టీఎంసీ ఎంపీలపై సస్పెన్షన్

న్యూఢిల్లీ: రాజ్యసభ కు చెందిన ఆరుగురు తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలను చైర్మన్ వెంకయ్యనాయుడు సస్పెండ్ చేశారు. పెగాసస్ వ్యవహారంపై చర్చ చేపట్టాలని వెల్‌లోకి దూసుకువచ్చిన ప్లకార్డులు ప్రదర్శించిన ఘటనలో ఆ ఎంపీలను బహిష్కరించారు. ఒక రోజు పాటు వారిపై సస్పెన్షన్ విధించారు. సస్పెండ్ అయినవారిలో డోలాసేన్, నదీముల్ హక్, అబిర్ రంజన్ బిశ్వాస్, శాంతా చెత్రి, అర్పితా ఘోష్, మౌసమ్ నూర్‌లు ఉన్నారు. ఈ ఆరుగురు ఎంపీలు రాజ్యసభ వెల్‌లోకి వచ్చారని, చైర్ ఆదేశాలను ధిక్కరిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారని, ఇవాళ ఉదయం వీరి ప్రవర్తన సభలో సరిగాలేదని, రూల్ 225 ప్రకారం వారిపై ఒక రోజు సస్పెషన్ విధిస్తున్నట్లు రాజ్యసభ ఓ ప్రకటనలో తెలిపింది. విపక్ష సభ్యుల ఆందోళనలతో ఇవాళ ఉదయం రెండు సార్లు రాజ్యసభ వాయిదా పడింది. ఆ సమయంలోనే కొందరు ఎంపీలపై చర్యలు తీసుకోనున్నట్లు వెంకయ్య వార్నింగ్ కూడా ఇచ్చారు.

## ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం..

హైదరాబాద్ : తెలంగాణలో 60 లక్షల పైచిలుకు కుటుంబ సభ్యులను కలిగిన అజేయమైన శక్తిగా టీఆర్ఎస్ పార్టీ ఎదిగింది. వీరందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని తేల్చిచెప్పారు. వారికి తప్పకుండా పార్టీ అండగా ఉంటుందని టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. వివిధ ప్రమాదాల్లో దుర్మరణం చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలకు కేటీఆర్ బీమా సాయం అందించారు.

(మిగతా 2లో..)

## హుజురాబాద్ ఉప ఎన్నిక ముంగిట..

# గంగుల కమలాకర్‌కు ఈడీ షాక్

కరీంనగర్,ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి:జిల్లాలో గ్రానైట్ అక్రమ రవాణపై ఈడీ కొరడా ఝులిపించింది. హుజురాబాద్ ఉప ఎన్నిక ముంగిట మంత్రి గంగుల కమలాకర్‌కు ఊహించని షాక్ తగిలింది. మంత్రికి సంబంధించిన గ్రానైట్ కంపెనీలకు ఈడీ నోటీసులిచ్చింది. గంగులకు చెందిన శ్వేత ఏజెన్సీతో పాటు మరో 8 ఏజెన్సీలకు ఈడీ నోటీసులిచ్చింది. ఈడీ నోటీసులపై ప్రస్తుతం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. గతంలో ఫెమా నిబంధనలు ఉల్లంగించారని ఎంపీ బండి సంజయ్ కేంద్రానికి ఫిర్యాదు చేశారు. తాజాగా ఈడీకి న్యాయవాదులు బేతి మహేందర్‌రెడ్డి, గంగాధర్ ఫిర్యాదు చేశారు. తక్కువ పరిణామం చూపి.. ఎక్కువ మోతాదులో గ్రానైట్ ఎగుమతి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. విదేశాలకు ఏ మేరకు ఎగుమతి చేశారో చెప్పాలని ఈడీ నోటీసుల్లో పేర్కొంది. ఇక్కడి కంపెనీలు గనులశాఖ నుంచి అనుమతి పొందిన దానికంటే ఎక్కువ గ్రానైట్‌ను విదేశాలకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఏపీలోని కాకినాడ, కృష్ణపట్నం, చెన్నై, విశాఖ పోర్టులకు వెళ్లి అధికారులు పరిశీలన చేసినట్లు చెబుతున్నారు. అయితే విదేశాలకు ఎగుమతి చేస్తున్న గ్రానైట్‌కు భారీ తేడా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇందుకు సంబంధించి మే 29న ఉన్నతాధికారులకు ఓ నివేదిన ఇచ్చినట్లు సమాచారం. కరీంనగర్ గ్రానైట్ అక్రమాలపై ఈడీతో పాటు సీబీఐకి కూడా ఫిర్యాదులు వెళ్లినట్లు జిల్లాలో ప్రచారం జరుగుతోంది. నేడో రేపో సీబీఐ రంగంలోకి దిగే అవకాలునట్లు తెలుస్తోంది.

## ఇకపై 57 ఏళ్ల పైబడిన వాళ్లందరికి పింఛన్.. జీవో జారీ

హైదరాబాద్ : వృద్ధాప్య పింఛను వయోపరిమితిని తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వయోపరిమితిని 65 ఏండ్ల నుంచి 57 ఏళ్లకు తగ్గించింది. ఇకపై అర్హులైన 57 ఏండ్ల వాళ్ళందరికీ కొత్త పెన్షన్లు అందనున్నాయి. వెంటనే ఇందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభించాలని అధికారులను సీఎం కేసీఆర్ ఆదేశించారు. నూతన పింఛన్ల నిర్ణయంపై రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వృద్ధాప్య పెన్షన్ల అర్హత వయస్సును 65 ఏండ్ల నుండి 57 సంవత్సరాలకు తగ్గిస్తూ ప్రభుత్వం జీవో 36, తేదీ: 04-08-2021 ను విడుదల చేసిందన్నారు. సంబంధిత ప్రక్రియను తక్షణమే ప్రారంభించి, అర్హులైన వాళ్ళందరికీ పెన్షన్లు అందించాలని అందులో పేర్కొన్నట్లు తెలిపారు.

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్
కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA CLUB
SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం
కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల
కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి
ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత
మా ప్రియతమా నాయకుడు
శ్రీ బేతి సుభాష్ రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
గడ్డం రవి కుమార్
టీ.ఆర్.యస్ సీనియర్ నాయకులు - ఉప్పల్ నియోజకవర్గం
DESIGN : BHIRUDHAR CREATIONS @ 7569 404 284

# దళిత ఆత్మగౌరవ దండోర యాత్ర విజయవంతం చేసుకోవాలి

మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు, ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రేస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ వెంకట్ నాయక్ అధ్యక్షతన ఆగస్టు 9 న జరిగే దళిత గిరిజన ఆత్మ గౌరవ దండోరా యాత్రను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నెల్లికుదుర్ మాజీ జడ్పీటీసీ హెచ్చు వెంకటేశ్వర్లు గారు హాజరు కావడం జరిగింది ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేవలం హుజురాబాద్ నియోజకవర్గ ఉప ఎన్నికల కోసమే 54 వేయిల ఓట్లు ఉన్న దళిత కుటుంబాలకు దళిత బంధు ఇవ్వడం ఈరోజు కేసీఆర్ గారి స్వార్థ పూరిత రాజకీయానికి నిదర్శనం అని ఆయన విమర్శించారు అలాగే దళిత బంధును రాష్ట్రమంతా అమలు చేయాలని ఈ సందర్బంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో కాంగ్రేస్ పార్టీ పక్షాన రాష్ట్రమంతా కూడా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్బంగా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది... ఈ దేశంలోనే దళిత గిరిజన అభ్యున్నతికి అభివృద్ధికి పాటుపడిన ఏకైక పార్టీ కాంగ్రేస్ పార్టీ అని ఆయన కొనియాడారు...ఈ సమావేశంలో కురవి మండల అధ్యక్షులు జెర్రిపోతుల రంగన్నగౌడ్ గారు ఎంపీటీసీల సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య గారు డోర్నకల్ మండల అధ్యక్షులు డిఎస్ జగదీష్ నాయక్ గారు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల ఉపేందర్ గౌడ్ కురవి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చామాల శ్రీనివాస్ గారు బయ్యారం మండల ప్రచార కార్యదర్శి ఎంపీటీసీల సంఘము జిల్లా కార్యదర్శి బానోత్ మోహన్ జీ గారు మహిళ కాంగ్రేస్ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీ గారు నెల్లికుదుర్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సలుగు పూర్ణచందర్ గారు తదితరులు పాల్గొన్నారు.

# వాసాలమర్రి దళితుల అకౌంట్లలో 10 లక్షలు జమ: కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

వారి వివరాలను సేకరించాం. ఈ గ్రామంలో మొత్తం 76 దళిత కుటుంబాలు ఉన్నాయి. వాసాలమర్రిలో 100 ఎకరాలకు పైగా ప్రభుత్వ మిగులు భూమి ఉంది. ప్రభుత్వ మిగులు భూములను దళిత కుటుంబాలకు పంపిణీ చేస్తాం. దళితుల భూమిని మరెవ్వరూ తీసుకునే అర్హత లేదు. ప్రతి దళిత బిడ్డ రైతు కావాలి. వాసాలమర్రిలో కొత్త చరిత్ర సృష్టించాలి అని సీఎం కేసీఆర్ తెలిపారు.

**వాసాలమర్రిలో కొత్త ఇండ్లు కట్టిస్తాం**

ఈ ఊరు సరిగా లేనందునే అభివృద్ధి చేయాలని కార్యాచరణ రూపొందించుకుంటున్నాం. ఇవాళ గ్రామం మొత్తం తిరిగాను. కొన్ని ఇండ్లు మట్టితో ఉన్నవి. ఒక్కటి కూడా ఇటుకల ఇల్లు కనబడలేదు. కూలిపోయే దశలో ఇండ్లు ఉన్నాయి. వరద నీళ్లు ఇండ్లలోకి వచ్చే విధంగా గ్రామం ఉంది. మొత్తం ఊరు కూలగొట్టి.. మంచిగా చేసుకుందాం. రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీతో పాటు వీధి దీపాలను ఏర్పాటు చేసుకుందాం. ఎర్రవెల్లిలో ఊరు మొత్తానికి కూలగొడితే ఊరోళ్లు ఎక్కడ ఉండాలి అనే ప్రశ్న వచ్చింది. మద్రాస్ నుంచి ప్రత్యేకమైన టెంట్లను తెప్పించి.. దాంట్లో ఉంచాం. ఊరు కట్టిన తర్వాత అందరూ ఇండ్లలోకి వచ్చారు. వాసాలమర్రిలో కూడా అలా జరగాలని కోరుకుంటున్నా. గొప్ప మార్పు రావాల్సిన అవసరం ఉంది. ఇంజినీరింగ్ పద్ధతుల్లో ఇండ్లు నిర్మించుకుంటే సుఖజీవనం ఉంటుంది. దళితులే కాదు బీసీలు కూడా పేదరికంలోనే ఉన్నారు.. వారిని కూడా ఆదుకుందాం. అలా ఊరంతా బాగుపడుతుందని సీఎం కేసీఆర్ అన్నారు.

# ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం..

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ భవన్‌లో 80 మంది నాయకులు, కార్యకర్తల కుటుంబాలకు రూ. 2 లక్షల బీమా సాయం అందించి, వారిలో మనో ధైర్యాన్ని నింపారు. ఆ కుటుంబాలతో కలిసి కేటీఆర్ లంచ్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ భవన్‌కు వచ్చిన 80 మంది కుటుంబ సభ్యులకు హృదయపూర్వక నమస్కారాలు. మీ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న భర్త, సోదరుడు, కుమారుడు ఎవరైనా కావొచ్చు వివిధ ప్రమాదాల్లో మరణించారు. అలాంటి కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుంది. కేసీఆర్ అండగా ఉంటున్నారు. ఈ కుటుంబాల స్థితిగతులను పార్టీ నాయకులు అడిగి తెలుసుకున్నారు. మాకు ఇల్లు లేదు అని కొంతమంది.. పిల్లలు చిన్నవారు ఉన్నారు.. గురుకులాల్లో అడ్మిషన్స్ కల్పించాలని కోరారు. చదవుకున్న అమ్మాయిలు ఉన్నారు.. తమకేదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరారు. చనిపోయిన తర్వాత పెన్షన్ రావట్లేదని తెలిపారు. మీ అందరికీ తాము అండగా ఉన్నాం. రాబోయే పదిహేను రోజుల్లో మీరు అడిగిన పనులు చేసిపెట్టే బాధ్యత తమదే అని కేటీఆర్ స్పష్టం చేశారు. 18 కోట్ల పైచిలుకు రూపాయాలను ఇన్సూరెన్స్ కడుతున్నామని చెప్పారు. 950 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ ప్రమాదాల్లో దుర్మరణం పాలయ్యారు. ఈ కుటుంబాల యొక్క బాగోగులు చూసుకోవాల్సిన బాధ్యత పార్టీ జనరల్ సెక్రటరీలతో పాటు ఎమ్మెల్యేలదే అని తెలిపారు. వీరందరికి త్వరలోనే సాయం చేస్తామన్నారు. కేసీఆర్ నాయకత్వంలో మనందరం ముందుకు పోదామని పిలుపునిచ్చారు. వారం పది రోజుల్లోనే పిలిచి.. మీ సమస్యలను పరిష్కారిస్తామని కేటీఆర్ తెలిపారు.

# ఈ నెల 9న, ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని హక్కుల పరిరక్షణ దినోత్సవంగా జరపండి: గుమ్మడి

CPI (ML)
న్యూడెమోక్రసీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం ,ఆగస్టు 4 ,ప్రజా పాలన, ప్రతినిధి :సిపిఐ ఎంఎల్ న్యూడె మోక్రసీ, బుధవారం కొత్తగూడెం ఇప్టూ ఆఫీసు లో జరిగిన సమావేశం లోమాజి గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ ఈ నెల 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని హక్కుల పరిరక్షణ దినోత్సవం గా జరపండి.కలెక్టరేట్ ముందు జరిగె దర్నా ను జయప్రదం చెయాలని కొరారు.ఆదివాసులు చేసిన సుదీర్ఘ పోరాటాల వల్ల 2006 లో అటవీహక్కు ల చట్టంవచ్చింది. దీని ప్రకారం ఆదివాసి కుటుంబానికి 10 ఎకరాలకు హక్కు కల్పించాలి కానీ ప్రాజెక్టులు పరిశ్రమలు వివిధ రకాల గనులు రోడ్ల వెడల్పు తదితర పథకాలకు వేల లక్షల ఎకరాలు అడవులు విధ్వంసానికి అనుమతులిస్తున్న ప్రభుత్వాలు తరతరాలుగా సాగు చేసుకుని జీవిస్తున్న కొద్దిపాటి పోడు భూముల నుండి గెంటి వేయడానికి అటవీ శాఖ ద్వారా ఆదివాసులు ఇతర పేదలపై దాడులు దౌర్జన్యాలు చేయడం అత్యంత దుర్మార్గం చివరకు గతంలో పట్టా హక్కు పత్రాలు ఇచ్చి సాగు చేసుకుంటున్న భూములు నుండి కూడా గెంటి వేయడానికి అనేకచోట్ల పూనుకోవడం అన్నింటికీ మించిన దుర్మార్గం ఈ విధంగా ప్రభుత్వాలే చట్టాలను కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తున్న విగత ఎన్నికల్లోనూ తర్వాత రాష్ట్ర అసెంబ్లీలోనూ సాగు చేసుకుంటున్న పోడు భూములకు తాను స్వయంగా జిల్లాలకు వచ్చి దగ్గరుండి పరిష్కరిస్తానని అనేకచోట్ల ముఖ్యమంత్రి చేసిన వాగ్దానాలు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఎక్కడా అమలు కాలేదు ఇది అత్యంత దుర్మార్గ మైనదని అన్నారు.ఆదివాసులు పేద రైతులు ప్రపంచ ఆదివాసుల దినోత్సవం సందర్భంగా పోడు భూముల రక్షణ కొరకై కొమరం భీమ్ బిర్సా ముండా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఏ భూములకు కోసం అయితే కొట్లాడ్యారోవారి యొక్క స్ఫూర్తితో, ప్రభుత్వ నియంత్రుత్వ పోకడలకు వ్యతిరెఖంగా,, ఆదివాసీ పోడు భూములలో హరిత హారం పేరుతో మొక్కలు నాటడానికి వ్యతిరేకంగా పోరాడాలని అనారు. ,ఆగస్ట 5నుండి పోడు రైతుల పాదయాత్ర అశ్వారావు పెట నుండి ప్రారంభమై 9 వ తెదికి కొత్తగూడెం జిల్లా కెద్రం కు చెరుకొని కలెక్టరెట్ ముందు దర్నా ఉంటుందని జిల్లా పోడు సాగుదారులు,గిరిజనులు.రైతులు అదిక సంఖ్య లో వచ్చి జయప్రదం చెయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు మాచర్లసత్యం,పార్టి పట్టణ కార్యదర్శి పెద్ద బోయిన సతీష్ ,డివిజన్ నాయకులు. యన్,సంజీవ్ .నాయకులు. క్రిష్ణ,సమ్మయ్య, రామక్రిష్ణ,విజవ్ ,శంకర్. నర్సింహా, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రమంతా గొర్రెల పంపిణీ చేయాలి

నెల్లికుదురు, ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్రమంతా రెండో విడత గొర్రెల పంపిణి వేగవంతం చేయాలని, జిల్లా లో గొల్లకుర్మలకు రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తారా.? మంత్రులు ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తారా.? రాజీనామాలు చేయకుండా రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభిస్తారో ఆలోచించుకోవాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ అన్నారు. బుధవారం నెల్లికుదురు మండలంలోని చెట్ల ముప్పారం గ్రామంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు కొమ్మన బోయిన శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొల్లం అశోక్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకం ఒక సంవత్సరంలోనే గొల్ల కురుమల అందరికీ గొర్రెల పంపిణీ చేస్తానన్న ప్రభుత్వం మూడు సంవత్సరాలు పూర్తయిన కూడా పూర్తిస్థాయిలో గొర్రెల పంపిణీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఉప ఎన్నికలు ఉన్న చోటే గొర్రెల పంపిణీ మిగతా సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారు కాబట్టి మన జిల్లాలో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా రాజీనామా చేస్తే మన జిల్లాలో కూడా గొర్రెల పంపిణీ మిగతా సంక్షేమ పథకాలు వస్తాయని ఇప్పటికే గొల్ల కురుమల అందరూ మన జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు మంత్రులు గొర్రెల పంపిణీ చేస్తారా..? రాజీనామా చేస్తారో..? వారే తేల్చుకోవాలని అన్నారు. తెలంగాణ అంటే ఒక హుజురాబాద్ మాత్రమే కాదు రాష్ట్రమంతటా గొర్రెల పంపిణీ చేయాలని వారు హితవు పలికారు. రాష్ట్రంలో డీడీలు కట్టి మూడు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న గొల్ల కురుమల అందరికీ పంపిణీ చేయకుండా ఉపఎన్నికలు ఉన్నచోట మాత్రమే పంపిణీ చేయడం రాజకీయ ప్రయోజనాల కోసమే తప్ప గొల్ల కురుమల మీద ప్రేమ కాదని అన్నారు. గొల్ల కుర్మలపై కేసీఆర్ కు ప్రేమ ఉంటే అన్ని జిల్లాలలో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం వెంటనే ప్రారంభించాలని లేనియెడల రాష్ట్రంలో ఉన్న గొల్లకురుమల అందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు చల్లగొల్ల మల్లయ్య, ఉపాధ్యక్షులు పయ్యావుల మల్లయ్య, కోశాధికారి గంద్రకోటి కుమార్, సహాయ కార్యదర్శి గూదే రమేష్, మహేష్, మంచాల హరీష్, కొమ్మన బోయిన యాకయ్య, చిన్నాల కటయ్య, ఒర్రె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నాలాను మళ్లించి చేపట్టిన నిర్మాణ పనులపై చర్యలు తీసుకోండి: గచ్చిబౌలి డివిజన్ కార్పోరేటర్ గంగాధర్ రేడ్డి

శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల గ్రామంలో ఓ బహుళ నిర్మాణ సంస్థ విల్లాల నిర్మాణం చేపట్టింది. నాలను మళ్లించి నిర్మాణ పనులను చేపట్టిన బహుళ నిర్మాణ సంస్థ పనులను స్థానికులతో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పోరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు. గత ఏడాది కురిసిన వర్షాలకు నాల చుట్టు ప్రక్కల కాలనిలు మునిగి పోయాయి. దీంతో వారు కోర్టును ఆశ్రయించారు. నాల నిర్మాణ పనుల పై కోర్టు స్టే విధించింది. స్టే ఉత్తర్వులు పక్కన పెట్టి నాల పనులు చేపట్టడంతో గచ్చిబౌలి డివిజన్ కార్పోరేటర్ ఇరిగేషన్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రేడ్డి మాట్లాడుతు నాలను దారి మల్లించి పనులు చేపట్టడం వలన వర్షా కాలంలో చుట్టు పక్కల కాలనిలు నిట మునగడం జరుగుతుందని. అధికారుల నిర్లక్ష్యం కారణంగా పనులు జరుగుతున్నాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కోర్టులో నాల పనులపై స్టే ఉన్న నిర్మణా పనులను ఎలా చేపట్టారని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు డిఇ నళిని, ఎఈ శేషగిరిరావు , ఎఈ కృష్ణ వేణి ,వర్క్ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథ్ , రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, గచ్చిబౌలి డివిజన్ వైస్ ప్రెసిడెంట్ తిరుపతి. డాక్టర్స్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బుచి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ , రాజేష్, యంగయ్ గౌడ్, ఎక్జిక్యూటివ్ మెంబెర్స్ సిందురి, ప్రసాద్ రావు, శివ రామకృష్ణ, నాగభూషణం, సీనియర్ నాయకులు వసంత్ కుమార్ యాదవ్ గారు, వెంకట్ రెడ్డి గారు, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీ రాములు, శ్రీనివాస్ ,హరీష్ శంకర్ యాదవ్ ,కిషన్ గౌలి, మన్నే రమేష్, రాయుడు, వినయ్, బాలరాజు,వేణు, ప్రసాద్ , జై శ్రీనివాస్, పీ రాజు శ్రీను, వెంకటేష్, సునీల్ , ఆనంద్, గౌరక్, అంబజి, నర్సింగ్ రావు, నాయుడు, నరేష్, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కొరకు జడ్సీ రవి కిరణ్, డిసీ వెంకన్న లను కలిసిన గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ రవి కిరణ్, డిప్యూటీ కమీషనర్ వెంకన్నలను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండాలో నూతన కమ్యూనిటీ హాల్ కోరటం జరిగింది. అనంతరం రాయదుర్గం, కేశవ నగర్, నేతాజి నగర్ లో డ్రైనేజి, నీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. గచ్చిబౌలి డివిజన్ లో నెలకొన్న సమస్యలపై, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై డిప్యూటీ కమీషనర్ వెంకన్నతో కార్పొరేటర్ చర్చించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, గచ్చిబౌలి డివిజన్ వైస్ ప్రెసిడెంట్ తిరుపతి. సీనియర్ నాయకులు శ్రీ రాములు, శ్రీనివాస్ ,హరీష్ శంకర్ యాదవ్ ,కిషన్ గౌలి, మన్నే రమేష్, ,వేణు, ప్రసాద్ , జై శ్రీనివాస్, పీ రాజు శ్రీను, వెంకటేష్, సునీల్ , ఆనంద్, గౌరక్, అంబజి, నర్సింగ్ రావు, నాయుడు, నరేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో ముదురుతున్న ముసలం

ఇబ్రహీంపట్నం ఆగస్ట 4 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గ స్థాయిలో ఆయా మండలలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ లను నియమించే సమావేశం మంచాల మండలం చిత్తాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన మల్రెడ్డి రంగారెడ్డి కుమారుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి , మరియు మాజీ ఎంపీపీ మర్రి నిరంజన్ రెడ్డి మధ్య మాటల యుద్ధం జరిగింది .కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా బాద్యుల సమావేశంలో రసాభాస జరిగింది. రెండు గ్రూప్ లు గా విడిపోయిన కాంగ్రెస్ నేతలు పరస్పరం దూషించుకున్నారు. మాటలతో ఆగిపోకుండా ఒకరిమిది ఒకరు కుర్చీలు విసురుకున్నారు. అనంతరం మాజీ ఎంపీపీ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గతం లో పార్టీ నుండి బహిష్కరించిన ఏ పదవి లేకుండా నియోజకవర్గంలో ఎలా పర్యటిస్తారని ఆయన ప్రశ్నించారు. మంచాల మండలం లో ఒక జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ నుండి అభ్యర్థిగా సమాచారం తనకు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల స్థాయి కన్వీనర్ లను ఎన్నుకోవడం ఎంతవరకు సమంజసమని ఆయన దుయ్యబట్టారు. మంచాల మండలం లో జడ్పిటిసి అధికారంలో ఉండి కూడా తనకు సమాచారం ఇవ్వకుండా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున కార్యక్రమాలు ఎలా నిర్వహిస్తారని అన్నారు. మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం లో ప్రతి నాయకుడిని , ప్రతి కార్యకర్తలని కలుపుకొని పార్టీని ముందుకు తీసుకెళ్తానని ఆయన అన్నారు. త్వరలోనే నియోజకవర్గ స్థాయిలో ఉన్న ప్రతీ గ్రామానికి పాదయాత్ర నిర్వహిస్తామని అన్నారు.పాదయాత్ర కూడా మంచాల మండలం నుండి ప్రారంభిస్తానని వారు అన్నారు.

# ఆరుట్ల గ్రామం లో ఊరా పోచమ్మ బోనాల ఉత్సవాలు

ఇబ్రహీంపట్నం ఆగస్టు 4 ప్రజాపాలన ప్రతినిధి :ఆరుట్ల గ్రామ పంచాయతీ భవనం లో శ్రావణమాస బోనాల ఉత్సవాల గురించి గ్రామ ప్రథమ పౌరుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షతన గ్రామంలోని వివిధ కులాల పెద్ద మనుషులు గ్రామ పురోహితులు శ్రీధర్ మరియు వివిధ పార్టీ నాయకులుతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ పాండాల.జంగయ్యగౌడ్ గారు ,ఎంపీటీసీ కావాలి శ్రీనివాస్ ముదిరాజ్ గారు,%భ్రూాజూ% డైరెక్టర్లు జనార్దన్ రెడ్డి గారు, హన్మంత్ రెడ్డి గారు, పద్మ శ్రీశైలం మాజీ సర్పంచ్ లు పాండరిగౌడ్,యాదయ్య , మాజీ %వీూంజ% లు నూకం.సత్తయ్య,శ్రీకాంత్ ,వార్డు సభ్యులు ఆధ్వర్యంలో బోనాల గురించి చర్చించడం జరిగింది ఈనెల 29:08:2021 రోజున అన్ని కుల సంఘాల బోనాలు ఒకే రోజు కోవిడ్ నిబంధనలకుసహకరించుకుంటూ సోషల్ డిస్టెన్స్పాటిస్తూ ప్రతి ఒక్కరూ మాస్కు ధరించి బోనాల ఉత్సవాలను జరుపుకోవాల అందరి సమ్మతం తో నిర్ణయించడం జరిగింది. శ్రీ శ్రీ శ్రీ ఆరుట్ల పోచమ్మ తల్లీ సాక్షిగా అందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ తల్లిని వేడుకుంటూ గ్రామ సర్పంచ్ గారు గ్రామ పెద్దల సహకారంతో తీర్మానం చేయడం జరిగింది

# పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేయాలి: వైయస్సార్ తెలంగాణ పార్టీ డిమాండ్

ఇబ్రహీంపట్నంఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్ర నాయకులు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ మంచాల మండలం అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తు వైయస్సార్ తెలంగాణ పార్టీ మంచాల మండలం నాయకులు నేనవత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో మంచాల మండలం ఎంపీడీఓ అధికారి చిలుకురి శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు ,ఈ సందర్భంగా వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ ,తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యినప్పటి నుండి ఏ ఒక్కరికి కూడా కొత్తగా పింఛన్లు మంజూరు చేయలేదు అన్నారు ,ప్రతి ఒక్కరికి దరఖాస్తు చేసు కోగానే అర్హులైన వారిని గుర్తించి వెంటనే పింఛన్లు మంజూరు చేస్తాం అని గొప్పలు చెప్పు కునే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పట్టి వరకు పింఛన్లు మంజూరు చేయలేదు అన్నారు , రేషన్ కార్డు వివిధ కారణాలతో పింఛన్లు తొలగించారు, పించన్ల కోసం వృద్దులు వికలాంగులు వితంతు మహిళలు దరఖాస్తు చేసుకొని ఏండ్లు గడుస్తున్నా పింఛన్లు మంజూరు చేయక పోవటం సిగ్గు చేటు అన్నారు ,స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశ కర్రెడ్డి పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేయించిన గొప్ప ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి గారు, ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఉన్న పింఛన్లను ఎలా తొలగించాలి అని పనిగా పెట్టు కున్నాడు తప్ప కొత్త పింఛన్లు మంజూరు చేయటానికి చర్యలు తీసుకోవటంలో పూర్తిగా విఫలం అయ్యాడు అన్నారు వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించి పించన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలోపించన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారితో కలిసిఎంపీడీఓ కార్యాలయం ముందు ఆందోళన చేస్తాం అని హెచ్చరిస్తున్నాం, ఈ కార్యక్రమంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ మండలం నాయకుడు నేనవత్ శ్రీనివాస్ నాయక్,వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు గోరెంకాల నందకుమార్ ముదిరాజ్.ఉడుగుల భాస్కర్ గౌడ్.నీళ్ల హరిబాబు గౌడ్,బనవత్ సుధాకర్ నాయక్,సవవట్ రామారావు నాయక్. తదితరులు పాల్గొన్నారు

## ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలి

### చేవెళ్ళ డివిజన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ నూతన కార్యవర్గం ఎన్నికలో జిల్లా అధ్యక్షులు అజయ్

రంగారెడ్డి జిల్లా,(ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ముదిగొండ అజయ్ మాట్లాడుతూ. ఫోటోగ్రాఫర్ లను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఏరా పల్లి శేఖర్ ఆధ్వర్యంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా కృష్ణమల్ల శివ శేఖర్ గౌరవాధ్యక్షులుగా కోనేరు దశరథ్,పెద్ద గొల్ల పాండు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా మల్లేష్ యాదవ్ , మంగలి వెంకటేష్ ,బలరాం కోశాధికారిగా పెద్ద గొల్ల జనార్ధన్, మల్లేష్ ,కార్యదర్శి మహేశ్వర చారి, ప్రచార కార్యదర్శి బాలు, యాదయ్య, కమిటీ సభ్యులనమ వెంకటేష్, భీమేష్, శ్రీధర్ చారి, దేవేందర్ గౌడ్, అశోక్, నాని,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఆత్మగౌరవ దండోర యాత్ర విజయవంతం చేసుకోవాలి

మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు, ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ వెంకట్ నాయక్ అధ్యక్షతన ఆగష్టు 9 న జరిగే దళిత గిరిజన ఆత్మ గౌరవ దండోరా యాత్రను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నెల్లికుదుర్ మాజీ జడ్పీటీసీ హెచ్చు వెంకటేశ్వర్లు గారు హాజరు కావడం జరిగింది ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేవలం హుజురాబాద్ నియోజకవర్గ ఉప ఎన్నికల కోసమే 54 వేయిల ఓట్లు ఉన్న దళిత కుటుంబాలకు దళిత బంధు ఇవ్వడం ఈరోజు కేసీఆర్ గారి స్వార్థ పూరిత రాజకీయానికి నిదర్శనం అని ఆయన విమర్శించారు అలాగే దళిత బంధును రాష్ట్రమంతా అమలు చేయాలని ఈ సందర్బంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన రాష్ట్రమంతా కూడా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్బంగా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది... ఈ దేశంలోనే దళిత గిరిజన అభ్యున్నతికి అభివృద్ధికి పాటుపడిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన కొనియాడారు...ఈ సమావేశంలో కురవి మండల అధ్యక్షులు జెర్రిపోతుల రంగన్నగౌడ్ గారు ఎంపీటీసీల సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య గారు డోర్నకల్ మండల అధ్యక్షులు డిఎస్ జగదీష్ నాయక్ గారు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల ఉపేందర్ గౌడ్ కురవి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చామాల శ్రీనివాస్ గారు బయ్యారం మండల ప్రచార కార్యదర్శి ఎంపీటీసీల సంఘము జిల్లా కార్యదర్శి బానోత్ మోహన్ జీ గారు మహిళ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీ గారు నెల్లికుదుర్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సలుగు పూర్ణచందర్ గారు పాల్గొన్నారు

## కిసాన్ మోర్చా కార్యవర్గ సమావేశం

మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు, ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: జిల్లా కేంద్రంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గా చిలుకూరి రమేష్ గారు రు కిసా న్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బీరవెల్లి సురేందర్ రెడ్డి గారు బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రావు గారు కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి గుర్రం నాగేశ్వర రావు గారు జిల్లా ఉపాధ్యక్షుడు నామా నాగేశ్వరరావు గారు ఎఫ్ పి ఓ నేత గారు కార్యదర్శి మొగిలి గారు ఏనుగంటి వెంకట గారు వడ్లకొండ యాకయ్య గారు రు బాలరాజు గారు రామ్మూర్తి గారు తదితరులు పాల్గొన్నారు

## డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు ప్రారంభం

### విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

వికారాబాద్ బ్యూరో 04 ఆగస్ట్ ప్రజాపాలన :ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలను ప్రారంభిస్తున్నట్లు విద్యా శాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. వికారాబాద్, పరిగి, మహేశ్వరం, ఉప్పల్ లో ప్రారంభిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు సంబంధించి ఈ నెల 5 నుంచి 18 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కళాశాల్లో ప్రవేశాల కోసం దోస్త్ వెబ్ సైట్ కు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గతంలో స్థానికంగా డిగ్రీ కళాశాలలు లేకపోవడంతో హైదరాబాద్ నగరానికి వచ్చి విద్యార్థులు ఎన్నో వ్యయ ప్రయాసాలకు గురయ్యేవారని, ప్రస్తుత ప్రభుత్వం స్థానిక ప్రాంతాలపై దృష్టి సారించి విద్యావకాశాలు పెంచుతుందని అన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాలు వినియోగించుకొని ప్రయోజకులు కావాలని కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు అండదండ

బాలాపూర్: ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్ అన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 29వ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ మాజీ ఎంపీటీసీ జటావత్ శ్రీనివాస్ నాయక్, 12వ వార్డ్ కార్పొరేటర్ తో కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదగా లబ్ధిదారులేకు నేనావత్ బుజ్జి భర్త బిక్షపతి 40 వేల రూపాయల చెక్కు అందజేశారు. ఇంద్రావత్ రవి నాయక్ మాట్లాడుతూ.... నేనావత్ బుజ్జి భర్త బిక్షపతి గత కొద్ది రోజుల నుండి బుజ్జి అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె (బుజ్జి) కార్పొరేషన్ హాస్పిటల్ లో ఆపరేషన్ చేయించుకున్నారు. అందుకుగాను కంటెస్టెంట్ కార్పొరేటర్ శ్రీను నాయక్ సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేసి, బుధవారం నాడు ఆ చెక్కు ను అందజేసి వాళ్లకి ఆపద్బంధువుగా ఆదుకున్నారని కొనియాడారు. టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని మంత్రి అన్నారు. లబ్ధిదారులు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు.

## చేవెళ్ల లోక్ సభ పరిధిలోని పర్యాటక ప్రదేశాల అభివృద్ధి కోసం కేంద్రం నిధులు ఇవ్వాలి: ఎంపీ రంజిత్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా(ప్రజాపాలన ప్రతినిధి) :చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి ని ఎంపీ డాక్టర్ జి.రంజిత్ రెడ్డి కోరారు. రామప్ప ప్రపంచ స్థాయి పర్యాటక ప్రాంతగా అభివృద్ధి కోసం కేంద్రం తరుపున నిధులు కేటాయించాలని బుధవారం ఢిల్లీలో ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కార్యాలయంలో కలిసి వినతి పత్రం తెలంగాణ ఎంపీ ల బృందం అందజేసింది. అలాగే తన పార్లమెంటు పరిధిలోని దుర్గం చెరువు,గండి పేట,హిమాయత్ సాగర్ ప్రాంతాలతో పాటు..వికారాబాద్ జిల్లాలోని అనంతగిరి హిల్స్, కోట్ పల్లి రిజర్వాయర్ లు హైదరాబాద్ నగరానికి దగ్గరగా వుంటాయని.. వీకెండ్స్ మరియు వేసవికాలంలో చాలా మంది పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంటుందని ఈ ప్రాంతాలకు మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి కేంద్రం నిధులను విడుదల చేసి సహకరించాలని ఎంపీ రంజిత్ రెడ్డి ప్రత్యేకంగా కోరారు.అందుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించి..చిన్న తనంలో అనంతగిరి కి వచ్చి ఆటలు ఆడుకునే వాడినని తన జ్ఞాపకాలను ఎంపీ గారితో పంచుకొని త్వరలోనే ఎంపీ రంజిత్ రెడ్డి పిలుపు మేరకు అనంతగిరి సందర్శిస్తానని ఆయన తెలిపారు.

## దళిత బంధు పథకం 119 నియోజకవర్గాల్లో అమలు చేయాలని ఆగస్టు 6న చలో అంబేద్కర్ భవన్ ఖమ్మం జయప్రదం చేయండి...

పాలేరు ఆగస్ట్ 4( ప్రజాపాలన ప్రతినిధి ) : బుధవారం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో టౌన్ కమిటీ అధ్యక్షుడు పగిడి కత్తుల రామకృష్ణ అధ్యక్షతన మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దళిత బంధు పథకం 59 ఉపకులాలను మోసం చేసే బంధు పథకం కాకూడదని తెలంగాణ సాధించుకోవటానికి జరిగిన బహిరంగ సభల్లో తెలంగాణ ఏర్పడితే తెలంగాణ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి దళితుడే అని ప్రకటించిన కెసిఆర్ ఆయన ముఖ్యమంత్రి అయ్యారని, ముఖ్యమంత్రి అయిన తర్వాత దళితులకు 3 ఎకరాల ఇస్తానని,మరొకసారి మోసం చేసిన కేసీఆర్ ఇప్పుడు దళిత బంధు పేరుతో మరొకసారి మోసం చేయటానికి కెసిఆర్ వస్తున్నారని తెలియజేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు పథకాన్ని ప్రారంభిస్తానని ప్రకటించిన ప్రభుత్వం 119 నియోజకవర్గాలలో అమలుచేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం మోసాలను పసిగట్టిన మహా జననేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 59 కులాల నాయకు లతో రాష్ట్రమంతా అన్ని జిల్లాలలో సభలు సమావేశాలు పెడుతూ ఆగస్టు 6న ఖమ్మం అంబేద్కర్ భవన్ కు రానున్నారు. కావున 59 ఉప కులాల నాయకులు ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయాలని నేలకొండపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వర్లు మాదిగ సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షుడు పగిడికత్తుల రామకృష్ణ, మాదాసి వెంకన్న, పొట్ట పింజర నాగులు,పి సైదులు, మాదిగ యువసేన మండల అధ్యక్షుడు జి శ్రీకాంత్, ఎం ఎస్ ఎఫ్ నాయకుడు తోళ్ల సురేష్, జి క్రాంతి, ఏ రఘు, టీ నాగరాజు, వినీల్, గోపి, సైదులు,శ్రీను,ఆనంద రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు దరఖాస్తులు

బాలాపూర్: ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలను ప్రారంభిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. మహేశ్వరం నియోజక వర్గంలో బడంగ్ పేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో తాత్కాలికంగా తరగతులను ప్రారంభిస్తున్నామని మంత్రి అన్నారు. ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంబంధించి ఆగస్టు 05 నుంచి 18 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనుమతుల కోసం దోస్త్ వెబ్ సైట్ కు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రస్తుత ప్రభుత్వం కల్పించిన అవకాశాలు వినియోగించుకొని ప్రయోజకులు కావాలని కోరారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్

BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 05, ఆగష్టు 2021

# ప్రైవేట్ టీచర్ల గోస పట్టదా!

తెలంగాణ రాష్ట్రంలోని అత్యధికంగా నష్టపోయింది ప్రైవేట్ విద్యా సంస్థల్లో పని చేస్తున్నటువంటి టీచర్లు మాత్రమే. రాష్ట్రంలో పాఠశాల విద్యను అందిస్తున్న 11026 ప్రైవేట్ పాఠశాలలో 3.5 లక్షల మంది ఉపాధ్యాయులకు(బోధన/బోధనేతర) సాధారణ రోజులలో చాలీచాలని జీతాలు చెల్లించి, విద్యా హక్కు చట్టం 1994,జీవో.ఎంఎస్.నెంబర్.1 అమలు చేయకుండా వారిని శ్రమ దోపిడీకి గురి చేశారు. కరోనా పరిస్థితులలో కనీసం ఏ మాత్రం పట్టించుకోకుండా, జీతాలు చెల్లించకుండా ఉద్యోగులను ఉద్యోగాల నుంచి తొలగించి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కరొన ఆరంభంలో మార్చ్ 22,2020 నాడు జీవో.ఎంఎస్.నెంబర్.45, విడుదల చేస్తూ అందులోని పాయింట్.14 లో ఉద్యోగులకు పూర్తి వేతనాలు చెల్లించాలని లేదంటే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.కానీ యాజమాన్యాలు అది ఎక్కడ అమలు చేయాలేదు.దీనితో ఎంతో మంది టీచర్లు రోడ్డు మీద పడ్డారు,కొంత మంది ఆర్థిక ఇబ్బందులతో ఆత్మ హత్యలూ చేసుకొని చనిపోయారు.కరోనా రెండవ వేవ్ పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం మరొక జీవో జారీ చేసింది జీవో నెంబర్.102 అది కూడా ప్రైవేట్ విద్య సంస్థల యాజమాన్యాలు మాకు పట్టనట్టు వ్యవహరించారు.దానితో టీచర్లు రోడ్డు పై పండ్ల బండ్లు, చాయ బండ్లు, టిఫిన్ సెంటర్లు ఏర్పాటు చేసుకొని కాలం వెల్లదిస్తున్నా తరుణంలో పూర్తి లాక్ డౌన్ తో మరింత ఆర్థికంగా, మానసికంగా కృంగి పోయి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.కానీ యాజమాన్యాలు మాత్రం పట్టించుకోవడం లేదు.రాష్ట్ర ప్రభుత్వం కరోనా పరిస్థితులలో టీచర్ల ఆత్మ హత్యలూ చూసి ,టీచర్లకు కరొన ఆపత్కాల సాయం కింద ప్రతి ఒక్కరికి 2000/- రూపాయలు, 25 కేజీల బియ్యం ఇస్తామని చెప్పారు. దాని ప్రకారం గా ఏప్రిల్ (మొదటగా 1,24,704, రెండవ విడుత 83,993 అంటే 2,08697), మే(2,08697 మంది టీచర్లకు), జూన్ నెలలో 2.04 లక్షల మంది టీచర్లకు సహాయం అందించారు.కానీ కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా వ్యవహరించి,జీతాలు చెల్లించారు, టీచర్లకు ఆ సాయం కూడా అందకుండా వారి వివరాలను పంపకుండా వ్యవహరించాయి. దానితో చాలా మంది టీచర్లు ఆ సహాయాన్ని కూడా కోల్పోయారు. ఈ విషయం చూస్తే మీరీవ్వరు, మేమే (ప్రభుత్వం) ఇస్తాం వివరాలు ఇవ్వండి అంటే అది కూడా ఇవ్వనీ పరిస్థితి. దీన్ని బట్టి చూస్తే పూర్తిగా అధికారుల వైఫల్యమే అని తెలుస్తుంది. ప్రతి సంవత్సరం టీచర్ల వివరాలు లేకుండా అనుమతులు ఎలా ఇచ్చారో తెలియని పరిస్థితి. ప్రభుత్వం స్పందించి సహాయం చేస్తాం వివరాలు ఇవ్వండి అంటే , అప్పుడు ఉరుకులు పరుగులు పెట్టే వివరాలు సేకరించిన వారు మన విద్యాశాఖ అధికారులు.అంటే వారు ప్రవేట్ పాఠశాల పైన ఏ విధంగా పర్యవేక్షణ ఉందో అర్థం చేసుకోనవచ్చు. రాష్ట్రంలో ఉన్న విద్యా హక్కు చట్టాలు అమలు చేస్తే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదు. విద్యార్థుల నుంచి ఫీజులు తీసుకోవడం జరుగుతుంది కానీ టీచర్లను తొలగించి, జీతాలు చెల్లించకుండా అతి కొద్ది మంది టీచర్లను పెట్టుకొని(70% తొలగించారు) వారికి కూడా ఇచ్చే తాత్కాలిక జీతంలో 40 శాతం అని, 50 శాతం అని చెల్లిస్తు వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఉదాహరణకు ఒక టీచర్ కి 10 వేల జీతం ఇస్తే అందులో సగం జీతం,అంటే 5000/- ఇస్తున్నారు.ఇక్కడ ఒక్క సారి చూస్తే, టీచర్ ఇంటి దగ్గర నుంచి పాఠశాలలకు వెళ్లి చెప్పాలి అంటే రోజు రవాణా ఖర్చులు 60 /- అంటే 20 రోజులు తీసుకున్న 1200/- రూపాయలు మరియు వారి భోజన ఖర్చు 100/- రూపాయలు వేసుకున్న 20రోజులకి 2000/- రూపాయలు అవుతుంది, మొత్తం 3200/- ఒక్కరికి, మిగిలింది 1800/- మాత్రమే. మరి వారి ఇంటి అద్దె,కరెంట్ బిల్లు,నిత్యావసరాలు, వారి పిల్లల ఆలనాపాలనా ఏమిటి ? ఎలా బ్రతికేది ? ఒక్క సారి ఆలోచించండి. ఇలాంటి జీతాలతో టీచర్లు మానసికంగా కొందరు కృంగిపోతుంటే,ఉద్యోగాలు పోయి ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్న వారు మరికొందరు.ఎందరో ఉరి తాళ్ళు వేసుకొని చనిపోయారు.అభంశుభం తెలియని వారి పిల్లల భవిష్యత్ ఏమిటి ?

జీతాలు లేవు .. బిల్లులతో మోత :

కొత్తగా ఏర్పడిన మునిసిపాలిటీలలో వారు ఇల్లు ఉంటే వారు ఇంటి టాక్సీ లను కట్టలేనటువంటి పరిస్థితి.జీతాలు లేవు, ఈఎంఐ లే కట్టా లేక పోతున్నాం. టాక్సీ ఎలా కట్టాలని ఆలోచనలో ఉన్నారు. ఉదాహరణకి ఒక టీచరు ఇంటి టాక్సీ సంవత్సరానికి 8000/- అయితే ఆర్థిక సంవత్సరానికి నాలుగు వేల రూపాయలు ఒకవేళ కట్టనట్టు అయితే దానికి ఇంట్రెస్ట్ కూడా పడుతుంది.కానీ జీతం మాత్రం రాదు, మా గోస పట్టదా మీకు అని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటు టీచర్లకు ఆపత్కాల సాయం కింద 2000/- ఇచ్చారు.అది మూడు నెలలకి 6000/- అంటే తిరిగి అట్టి సహాయని రాష్ట్ర ప్రభుత్వనికి కట్టడం జరుగుతుంది,లేని పక్షంలో నిబంధనలు అని అధికారులు ఆర్డర్లు అని సామాన్యులైన టీచర్లను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇంటి కరెంట్ బిల్లు లు కట్టుకొలేని పరిస్థితి.దీనితో కరెంట్ వారు వారి వృత్తిలో భాగంగా కరెంట్ కట్టు చేసే పరిస్థితి ఏర్పడింది.

అదే పాఠశాల జీతం లేదు,పిల్లల ఫీజులు మాత్రం కట్టాలిలి లిలేదంటే లింక్ కట్టు

నగరంలోని ఒక పాఠశాలలో పనిచేస్తున్న టీచర్ కి జీతం ఇవ్వడం లేదు, కానీ అదే పాఠశాలలో టీచర్ పిల్లలు 8వ, 10వ తరగతి చదువుతున్నారు,వారికి ఫీజులు కట్టా లేదని ఆన్లైన్ తరగతులు కట్టు చేసారు.ఇలాంటీ పరిస్థితి ప్రైవేట్ విద్యాసంస్థలలో పనిచేస్తున్న టీచర్లది.

ప్రభుత్వ సహాయం కొనసాగించాలిలి లిబోర్డు ఏర్పాటు చేయాలి :

రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యకు చట్టాలను పటిష్టంగా చేసి విద్యార్థులు నష్టపోకుండా వారికి నాణ్యమైన విద్యను అందించేలా వారికి చదువు చెప్తున్న టీచర్లకు ఒక ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి దాని ద్వారా ప్రతి నెల జీతాలు వారికి అందేలా చూడాలని కోరుతున్నాం. కరోనా పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం కరోనా సహాయం కింద బడులు తెరిచే అంతవరకు టీచర్లకు ఇస్తామన్నా సహాయం కొనసాగించాలని, ప్రైవేట్ టీచర్లు కూడా తెలంగాణ బిడ్డలే, వారిని ఇబ్బంది నుంచి బయట పడేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వనీ కోరుతున్నాం.



## ఇవ్వాళ ఆకాశం మా ఇంటికి వస్తానంది

ఎంతగానో పిలిచి పిలిచి
విసిగిపోయాకజి
ఇక మరేం వస్తుంది లెమ్మని
ఆశలన్నీ విరగ్గొట్టుకున్నాక
ఏ పరాకునుందో ఏమో
ఇవ్వాళ ఆకాశం మా ఇంటికి వస్తానంది

చెప్పొద్దూ!
మాదొక అంటరాని ఇల్లు
(రైతులంతా అంటరానివాళ్లే కదా)
కనడమే తప్ప
ఏ గింజమీదా మా పేరుండదు
పొలమూ బత్రా మా చేతుల్లోంచి
కొరమీనుల్లా జారి
పెద్దపాదాల బుట్టల్లోకి చేరిపోతాయి
మా పొత్తిళ్లలోని బంగారు నవ్వుల్ని
పెద్దచేతులు పెకళించుకుపోయి
మార్కెట్ మెడలో వేస్తాయి

వస్తోందో రాదో కానీ
ఆకాశం నల్ల చెప్పులేసుకుని
మా ఇంటికి వస్తానన్నపుడు
మా కళ్లల్లో మబ్బుతోరణాలు కదలాడాయి
మా బీళ్లు ఒక్కసారిగా మోరలెత్తి
పెదవులు తడుపుకుంటూ చూసాయి
కాళ్ళు అరకలయ్యేందుకు ఉవ్విళ్లూరాయి
మనసుజి
మడులు మడులుగా విచ్చుకుంది

ఇంతకీ ఇవ్వాళ
ఆకాశం నిజంగా మా ఇంటికి వస్తుందా?

# మసకబారుతున్న బిజెపి ప్రాభవం!

న్యూ ఢిల్లీ ఆకాశాన కారు చీకట్లలా మేఘాలు అలముకున్నాయి. అవి, దేశ రాజకీయ వాతావరణాన్ని ప్రతిబింబించే విధంగా ఉన్నాయనడం సత్య దూరం కాదు. పార్లమెంట్ సమావేశాలు జరిగిన ప్రతిసారీ రకరకాల ఉద్యమాలు నిర్వహించే ప్రజలు జంతర్‌మంతర్ సమీపంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించడం సాధారణం. ప్రభుత్వం తమ నిరసనలను పట్టించుకుంటుందనే ఆశపెద్దగా లేకపోయినా ఏదో ఒక రోజుపాలకుల గుండెలు కరగకపోతాయా అని ప్రజలు ఎదురుచూస్తూనే ఉంటారు. ప్రజల అసహనం పెల్లుబికినప్పుడు జంతర్‌మంతర్ వద్ద వాతావరణం కూడా మారిపోతుంది. 2004లో యుపిఏ ప్రభుత్వం ఏర్పడి ఏడేళ్లు పూర్తయిన తర్వాత రాజకీయ పరిస్థితి ఇదే రకంగా వేడెక్కడం స్పష్టంగా కనిపించింది. 2011లో యుపిఏ ప్రభుత్వంలో అవినీతికి వ్యతిరేకంగా అన్నాహజారే నిర్వహించిన ఉద్యమం ఆ ప్రభుత్వ పతనానికి నాంది పలికింది. 2011 జూన్‌లో బాబా రామ్‌దేవ్ నిరాహారదీక్ష నిర్వహిస్తున్న రాంలీలా మైదాన్‌లో అర్థరాత్రి పోలీసులు దాడి చేసి జనాన్ని చెదరగొట్టారు. 2012లో నిర్భయ అత్యాచార ఘటనకు వేలాది ప్రజలు స్పందించారు. జంతర్‌మంతర్ వద్దా, ఇండియాగేట్ వద్దా విద్యార్థినీ విద్యార్థులను, యువకులను అడ్డుకోలేక పోలీసులు నానా అవస్థలు పడ్డారు. అన్నిటి పర్యవసానంగా 2014లో యుపిఏ ప్రభుత్వం గద్దె దిగి మోదీ సారథ్యంలో భారతీయ జనతాపార్టీ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు కూడా చరిత్ర మరోరకంగా పునరావృతమవుతుందా? మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడేళ్లైనప్పటి నుంచీ ఏదో రూపంలో నిరసన ధ్వనులు వినపడుతూనే ఉన్నాయి. పౌరసత్వ చట్టానికి వ్యతిరేకంగా జరిగిన నిరసన ప్రదర్శనలు, జామియా, జేఎన్‌యూలో విద్యార్థి నిరసనలు... ఇవన్నీ కొన్ని రోజుల పాటు ఎంత ఉద్రిక్త వాతావరణాన్ని కల్పించాయో అంతే వేగంగా సద్దుమణిగాయి. 9 నెలలుగా ఢిల్లీలో రైతుల నిరసన ప్రదర్శనలు జరుగుతూనే ఉన్నాయి. ఇవన్నీ ఒక ఎత్తు అయితే కరోనా లాక్‌డౌన్ సందర్భంగా లక్షలాదివలస కార్మికులు మైళ్లకు మైళ్లు నడిచి వెళ్లడం, కరోనా రెండో ప్రభంజనం సందర్భంగా వేలాది రోగులు ఆక్సిజన్ సౌకర్యాలులేక మరణించడం, ఆర్థికవ్యవస్థ అస్తవ్యస్తం కావడంతో పాటు ధరలు ఆకాశానికి అంటడం మోదీ ప్రభుత్వ వైఫల్యాలను, హ్రస్వదృష్టిని బహిర్గతం చేశాయి. మన్మోహన్ సింగ్ ప్రభుత్వం కూడా పదేళ్లు పాలించినందువల్ల మోదీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం కూడా పదేళ్లు కొనసాగడం పెద్ద విశేషం కాకపోవచ్చు. రెండు ప్రభుత్వాల్లోనూ ఏడేళ్ల పాలన తర్వాత వాటి పాలనా వైఫల్యాలు కొట్టొచ్చినట్లు కనపడ్డాయి. పరిస్థితి మారుతున్నదని భావిస్తున్నందువల్లే ప్రతిపక్షాలు ఇప్పటి నుంచే ఏకం కావడానికి సన్నద్ధమవుతున్నాయి. ప్రజాసమస్యలకు తోడుగా పెగాసస్ నిఘా అంశం వారిని ఏకం చేసింది. రెండువారాలుగా పార్లమెంట్‌ను ప్రతిపక్షాలు స్తంభింపచేయడం, మొత్తం ప్రతిపక్షాలన్నీ ఏకం కావడం విస్మరించదగ్గ పరిణామం కాదు. రెండవది, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇప్పుడిప్పుడే ప్రతిపక్షాలతో స్వంతంగా మాట్లాడగల ఆమోదయోగ్యత సంపాదించుకోగలగడం. ఒకప్పుడు రాహుల్‌ను ఏ మాత్రం పట్టించుకోని నేతలంతా ఇప్పుడు ఆయన ఏర్పాటు చేసిన అల్పాహార విందు సమావేశానికి హాజరు కావడం కూడా గుర్తించదగ్గ విషయం. భవిష్యత్‌లో రాహుల్ నాయకత్వ శైలి ఎలా ఉంటుందో ఇప్పుడే చెప్పలేకపోయినప్పటికీ ఒకరకంగా ప్రతిపక్షాలను ఏకం చేసిన, ఉన్న మిత్రపక్షాలను కోల్పోయిన ఘనత మోదీ ప్రవర్తనాశైలికే దక్కుతుంది. అంతే కాదు, ప్రతిపక్షాలను ఏ మాత్రం లెక్కచేయకుండా వారిని పూచికపుల్లలుగా చూసే మనస్తత్వం కూడా వారిని ఏకం చేస్తోంది. ప్రతిపక్షాలను భయకంపితుల్ని చేయడం, రకరకాల దర్యాప్తు సంస్థలను ప్రయోగించడం ద్వారా ప్రతిపక్షాలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేయడం మాత్రమే కాదు, పార్లమెంట్‌లో కీలకబిల్లుల విషయంలో తమను విశ్వాసంలోకి తీసుకోకపోవడం, పార్లమెంటరీ కమిటీలను బేఖాతరు చేయడం, ప్రతిష్టంభన ఏర్పడినప్పుడు కనీసం తమతో చర్చించాలన్న ఆలోచనే లేకపోవడం విపక్షాలను అవమానగ్రస్తుల్ని చేసి ఏకం చేస్తోంది. యుపిఏ ప్రభుత్వం చివరి మూడేళ్లలో బలహీనమైనట్లుగా మోదీ ప్రభుత్వం కూడా బలహీనపడుతుందా అన్న విషయంచెప్పడానికి వీల్లేదు. ఇందుకు కారణాలు అనేకం ఉన్నాయి. యుపిఏ పదేళ్లూ సంకీర్ణ ప్రభుత్వాన్ని నడిపింది. కాని మోదీ తన ఆకర్షణ మూలంగా బిజెపికి పూర్తి మెజారిటీని రెండు సార్లూ సాధించి పెట్టారు. కాంగ్రెస్‌తో పోలిస్తే బిజెపి అంత బలహీనమైన పార్టీ కాదు. దానికి ఒక బలమైన, మొత్తం పార్టీని, ప్రభుత్వాన్ని తన గుప్పిట్లో ఉంచుకోగల నాయకుడు ఉన్నారు. 2014 ముందు నుంచీ ఈ నాయకుడు తనకు తిరుగులేదన్నట్లుగా, దేశంలో అధ్యక్షపాలన నిర్వహిస్తున్నట్లుగా వ్యవహరిస్తున్నారు. కాని యుపిఏకు కానీ, మొత్తం ప్రతిపక్ష కూటమికి కానీ అలాంటి నాయకుడు లేనే లేడు. 2014లో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చే నాటికి బిజెపి ఏడు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నది. ప్రస్తుతం 12 రాష్ట్రాల్లో స్వంతంగా అధికారంలో ఉండగా, ఆరు రాష్ట్రాల్లో మిత్రపక్షాలతో కలిసి ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఇప్పుడు కాంగ్రెస్, కాంగ్రెస్ మిత్రపక్షాలు కలిసి ఆరు రాష్ట్రాల్లోనే అధికారంలో ఉన్నాయి. 2024 నాటికి ఈ పరిస్థితి మారి కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు, ఇతర బిజెపియేతర ప్రతిపక్షాలు పై చేయి సాధిస్తే కానీ మోదీని ఎదుర్కోవడం సాధ్యం కాకపోవచ్చు. ముఖ్యంగా ఈలోపు ఎన్నికలు జరుగనున్న ఉత్తరప్రదేశ్, పంజాబ్, కర్ణాటక, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ తదితర రాష్ట్రాల్లో బిజెపిపై కాంగ్రెస్, ప్రతిపక్షాలది పైచేయి కావాలి. ఆ తర్వాతే వారంతా ఒక కూటమిగా ఏకం కావడం, బిజెపికి ప్రత్యామ్నాయం ఏర్పడడం ఆచరణలో సాధ్యమవుతుంది. ఆ తర్వాతే ఎవరు నాయకుడన్న విషయం చర్చకు వస్తుంది. అందుకే ప్రతిపక్షాల ఐక్యత అనేది ఒక క్రమం అని, నేత ఎవరైనా తనకు అభ్యంతరం లేదని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు.మోదీకి కూడా అంతర్గతంగా సమస్యలు మొదలు కాలేదని చెప్పలేం. బహుశా పార్టీలో, ప్రభుత్వంలో పట్టు బిగించేందుకే ఆయన కేంద్రమంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరిపి వివిధ వర్గాలకు స్థానం కల్పించాల్సి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌లో యోగి అదిత్యనాథ్‌ను కదపాలని ఒక దశలో ఆలోచించి వెనక్కు తగ్గాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు యోగి అద్భుతంగా పాలిస్తున్నారని ప్రధానమంత్రి, హోంమంత్రి ఇద్దరూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. అది వారి రాజకీయ అవసరం. కర్ణాటకలో తప్పనిసరై యడ్యూరప్ప అనుయాయుడినే ముఖ్యమంత్రిగా నియమించాల్సి రావడం బిజెపి అధిష్ఠానం బలహీనత తప్పమరేమీ కాదు. అంతమాత్రాన కర్ణాటకలో ఆ పార్టీ అధికారం నిలబెట్టుకోగలుగుతుందా అన్నది చెప్పలేం. ఇప్పుడున్న అధికారం

కూడా ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం వల్ల వచ్చిందే కాని సహజంగా వచ్చింది కాదు. కర్ణాటకలో అధికారం నిలబెట్టుకోవడం మాత్రమే కాదు, దక్షిణాదిన మిగతా రాష్ట్రాల్లో కూడా బిజెపి ప్రవేశించే అవకాశాలు అతి కష్టంగా మారాయి. ఇతర రాష్ట్రాల్లో అధికారం స్థిరంగా ఉండాలంటే కూడా బిజెపి అధిష్ఠానం ఎన్నో ఎత్తుగడలు వేయాల్సి ఉంటుంది. మోదీ సారథ్యంలోని కేంద్రప్రభుత్వ విధానాలవల్ల పెద్దఎత్తున ఊపు వచ్చి జనం ఓటు వేసే పరిస్థితులు రోజురోజుకూ తగ్గిపోతున్నాయి. ఆయన ఉపన్యాసాలు కూడా గతంలో లాగా ఆకట్టుకోకపోగా, సోషల్ మీడియాలో వ్యతిరేక వ్యాఖ్యలను ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో బిజెపి విస్తరణ ఆగిపోయిందా, ప్రస్తుతం రివర్స్ గేర్‌లో ఉన్నదా అన్న అనుమానాలు రాజకీయ పరిశీలకులలో ప్రారంభమయ్యాయి. ఈ సంధి పరిస్థితుల్లో జనం చేసే ఆందోళనలే ప్రతిపక్షాలకు ఊతం ఇస్తాయి. ఏ ప్రతిపక్షం అండ లేకుండా రైతులు ఇన్నాళ్లు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. పట్టు వదలని విక్రమార్కుల్లాగా మళ్లీ వారు జంతర్ మంతర్ వద్ద నిరసనకు పూనుకుంటున్నారు. దేశంలో పలుచోట్ల ఉపాధి కల్పనావకాశాలు దెబ్బతినిపోగా, ఉన్న ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు అభద్రతలో పడ్డారు. రెండు రోజుల పాటు ఢిల్లీలో విశాఖ ఉక్కును కాపాడుకోవడం కోసం ఆందోళన చేసిన వందలాది ఉద్యోగుల్లో ఈ అభద్రత ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. పెట్రోలు, డీజిల్‌తో పాటు నిత్యావసర వస్తువుల ధరల పెరగడాన్ని బిజెపి నేతలు కూడా సమర్థించుకోలేకపోతున్నారు. ‘చెప్పకండి, ఆకాశానికి చిల్లు పెట్టడం సాధ్యం కాదని. ఆత్మ విశ్వాసంతో ఒక రాయి ఎత్తి గాలిలో బలంగా విసరండి చాలు..’ అని ప్రముఖ హిందీ కవి దుష్యంత్ కుమార్ ఎమర్జెన్సీ సమయంలో ఇదే విధంగా దేశ రాజకీయాలపై దట్టంగా అలముకున్న నల్లటి మేఘాలను చూసి రాశారు. ప్రస్తుత పరిస్థితి అదేవిధంగా ఉన్నది.

## గాంధీ పార్కును అందంగా తీర్చిదిద్దుతాం

**వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్**

వికారాబాద్ బ్యూరో 04 ఆగస్ట్ ప్రజాపాలన :గాంధీ పార్కును అందంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్ అన్నారు. బుధవారం వికారాబాద్ మున్సిపల్ కార్యాలయానికి సమీపంలో ఉన్న గాంధీ పార్కు ఆధునీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సమయానికి గాంధీ పార్కును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. పార్కులో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రంగా ఉంచేందుకు కార్మికులు అవిశ్రాంతంగా పనులు చేస్తున్నారని వివరించారు. కన్నులకు ఇంపుగా కనబడే విధంగా పనులు కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, శానిటేషన్ ఇస్పెక్టర్ నాగరాజు, మున్సిపల్ అధికారులు శివ, జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్ లో రియల్ విజన్ గ్రూప్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన సినీనటుడు అలీ

మేడిపల్లి, ఆగస్టు4 (ప్రజాపాలన ప్రతినిధి) : రియల్ ఎస్టేట్ రంగంలో ప్రజల మన్ననలు పొందుతున్న రియల్ విజన్ గ్రూప్ వారి నూతన కార్యాలయాన్ని ఉప్పల్ భగాయత్ శిల్పారామం దగ్గరలో ప్రారంభోత్సవం చేశారు. ఈ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీ నటుడు అలీ, సినిమా డైరెక్టర్ వి.సముద్ర ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్బంగా సంస్థ డైరెక్టర్లు గౌరీపతి రావు, బాలాజీ, సతీష్, శ్రీనివాస్ నాయక్, కృష్ణ ఎల్లా మాట్లాడుతూ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈస్ట్ హైదరాబాద్ లో భాగంగా పర్యాటకప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న యాదాద్రి, భువనగిరి పరిసర ప్రాంతాల్లో వందల ఎకరాల్లో అన్ని అనుమతులతో వెంచర్ లను అభివృద్ధి చేసి సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ధరలు అందుబాటులో ఉండేవిధంగా, అన్ని వసతులతో అందిస్తున్నామని తెలియజేశారు. ఈ రియల్ విజన్ గ్రూప్ ఎంతో మంది యువతకు ప్రత్యేక్షంగా, పరోక్షంగా ఉపాధిని కల్పిస్తున్నామని తెలిపారు.

## అంచెలంచెలుగా అభివృద్ధి పనులు ప్రారంభించిన మేయర్

బాలాపూర్: ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని 31వ డివిజన్ లో శ్రీ సాయి బాలాజీ హొమ్స్ ఫేస్ %××% కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహా రెడ్డి, ఏఈఈ బిక్కు నాయక్, , కాలనీ అధ్యక్షుడు రాజు నాయక్, చంద్రయ్య, దీప్తి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్లో శ్రీ నిహారిక డెంటల్ క్లినిక్ ను ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి

మేడిపల్లి, ఆగస్టు4 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ మెయిన్ రోడ్డులో డెంటల్ క్లినిక్ ను మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ నేత మందముళ్ళ పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఉప్పల్ మెయిన్ రోడ్డులోని శర్మ కాంప్లెక్స్ లో శ్రీ నిహారిక డెంటల్ క్లినిక్ ప్రారంభోత్సవం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీఆర్ ముఖ్య అతిథిగా విచ్చేసి క్లినిక్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోగుల దయాకర్ రెడ్డి, ప్రభాకర్, జెట్ట సుధాకర్, మేకల వెంకట్ రెడ్డి, మేకల రంగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్దాం

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 4 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహింపట్నం నియోజకవర్గ సమావేశం జరిగింది. యంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రావుల వీరేశం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో శుక్రవారం రోజు యన్ టిర్ ట్రస్ట్ భవన్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీని రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు కంకణబద్ధులై తిరిగి అధికారంలో కి తెచ్చే విధంగా నాయకులు కార్యకర్తలు పని చేయాలని సూచించారు .పార్టీ పటిష్ఠ కోసం గతంలో నిర్వహించిన ఎన్నో కార్యక్రమాలు. గురించి చర్చించారు. ఆరు యేండ్ల తెరాస పలనాలో పథకాల వైఫల్యాలు ఎతి చూపుతూ టీడీపీ పార్టీ ని బలోపేతం చేయగలమని నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జలమోని రవీందర్ ,మంచల్ మండల అధ్యక్షుడు సిహెచ్ చక్రపాణి, ఇబ్రహీంట్నంల మున్సిపాలిటీ అధ్యక్షుడు జక్క రాంరెడ్డి, టీడీపీ యువ నాయకులు మెట్టు దామోదర రెడ్డి, రంగారెడ్డి బిసిసెల్ అధ్యక్షులు పలసం బ్బుచ్చియా గౌడ్, టీడీపీ నాయకులు శ్రావణ కుమార్ చారీ, ప్రధాన కార్యదర్శి కొంద్రు కృష్ణ , మురళీ దర్ గౌడ్, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## బోనాల పండుగకు రాష్ట్ర ప్రభుత్వ నుంచి నిధులు

బాలాపూర్: ఆగస్టు 03, ప్రజాపాలన ప్రతినిధి : బోనాల పండగ సందర్భంగా దేవాలయాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ 15 కోట్ల నిధులు విడుదల చేసారని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఆషాడ మాస బోనాల సందర్భంగా మంజూరైన చెక్కులను మంగళవారం నాడు ఆయా దేవాలయాల ప్రతినిధులకు కార్పొరేషన్ మేయర్, కార్పొరేషన్ అధికారులతో పాటు కలిసి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అందజేశారు. మహేశ్వరం నియోజకవర్గానికి సంభందించి సుమారు 11 లక్షల రూపాయల సంభందించి చెక్కులను మంత్రి పంపిణీ చేసారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మాట్లాడుతూ.... రంగారెడ్డి జిల్లాలోని 349 దేవాలయ కు 1 కోటి 9 లక్షల 33 వేల రూపాయలు మంజూరు అయ్యాయన్నారు. జిల్లాలో ని జిహెచ్ఎంసి పరిధిలోని మహేశ్వరం, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, ఎల్ బి నగర్ లలోని దేవాలయాల కు నిధులు కేటాయించినట్లు మంత్రి అన్నారు. గత సంవత్సరం కోవిడ్ కారణంగా బోనాలు జరుపుకోలేక పోయామని,ఈ సంవత్సరం అత్యంత ఘనంగా నిర్వహించుకున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ చిగిరింత పారిజాత నరసింహ్మారెడ్డి, మీర్ పేట డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, మీర్ పేట్, బడంగ్ పేట్ కార్పొరేటర్లు ఆయా దేవాలయాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ కు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు

**ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కు కృతజ్ఞతాభివందనాలు తెలిపిన బంట్వారం నాయకులు**

**బంట్వారం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి**

వికారాబాద్ బ్యూరో 03 ఆగస్ట్ ప్రజాపాలన : ఏడు వసంతాల నుండి నిరీక్షిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల కలను నెరవేర్చిన వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కు బంట్వారం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బంట్వారం నాయకులు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. మంగళవారం బంట్వారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ..అసెంబ్లీ సమావేశంలో సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి ద్వారా వికారాబాద్ ఎమ్మెల్యే తన వాణిని బలంగా సీఎం కేసీఆర్, విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిల దృష్టికి తెచ్చారని గుర్తు చేశారు. ప్రైవేటు డిగ్రీ కళాశాలలోని ఫీజులు కట్టలేక ఎందరో విద్యార్థులు ఇంటర్మీడియట్ తోనే సరిపెట్టుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉండి ఉంటే నిరుపేదలు కూడా చదువుకోడానికి అవకాశాలు మెండుగా ఉండేవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు కళాశాలలో ఫీజుల మోతకు తల్లిదండ్రులు తల్లడిల్లేవారని అన్నారు. సమర్థవంతమైన నాయకుడైన ఎమ్మెల్యే పట్టువదలని విక్రమార్కునిలా కృషి చేసి డిగ్రీ కళాశాలను మంజూరు చేయించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మల్లేశం పిఎసిఎస్ వైస్ చైర్మన్ సుధాకర్ గౌడ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు నర్సింలు సర్పంచులు నరసింహారెడ్డి నర్సింలు నాయకులు శ్రీనివాస్ వెంకట్ శరణ రెడ్డి ప్రవీణ్ వెంకటయ్య లక్ష్మయ్య ఎల్లయ్య కలింపాషా శివకుమార్ శాంతకుమార్ మల్లేష్ ఆశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్ఆర్, డియంఆఫ్,టీడీఎస్ నిధులు మాకే కావాలి: ఎంపీపీ రవీందర్ గౌడ్

జిన్నారం, ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి:జిన్నారం మండల సీఎస్ఆర్, డియంఆఫ్,టీడీఎస్ నిధులు వెంటనే విడుదల చేయాలని జడ్పి సమావేశంలో సభ దృష్టికి తీసుకెళ్లిన ఎంపీపీ,. జిల్లా పరిషత్ సమావేశంలో జిన్నారం మండలం ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించి చాలా ఏళ్లు గడుస్తుందని అది ఇప్పుడు శిథిలావస్థకు చేరి వర్షాకాలంలో షార్ట్ సర్క్యూట్ కి కారణమవుతున్నాయని, ఇక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగులు బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడుపుతూ వైద్యానికి వస్తున్నారని, జిల్లా పరిషత్ సమావేశంలో కలెక్టర్ దృష్టికి జడ్పీ వైస్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది దయచేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నూతనంగా నిర్మించలని వేడుకున్నారు కలెక్టర్ మరియు జిల్లా చైర్మన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోసం అతి త్వరలో ఎమ్మెల్యే స్థాయి సమావేశం నిర్మించి సీఎస్ఆర్, డియంఆఫ్,టీడీఎస్ నిధులతో నూతనంగా నిర్మించే ప్రయత్నం చేద్దామని ఆయన తెలిపారు అలాగే జిన్నారం మండలంలోని వావిలాల జంగంపేట చెరువు కట్ట ను తొందరగా మరమ్మతు చేయాలని రెండు గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గతంలో చెరువు నిండి అలుగు ప్రవాహానికి రెండు గ్రామాల వంతెన తెగిపోయి చాలా ఇబ్బంది పడడం జరిగిందని కానీ సొంత నిధులతో తాత్కాలికంగా నిర్మించడం జరిగిందని, దయచేసి రెండు గ్రామాల చెరువు కట్ట మరమ్మతులు పూర్తి చేయాలని సభ దృష్టికి తీసుకెళ్లరు, దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధించిన అధికారులను ఆదేశించి వెంటనే చర్యలు తీసుకొని పనులు ప్రారంభించాలని తెలిపారు

## ఇసుక ట్రాక్టర్ లు పట్టివేత

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 04 (ప్రజాపాలన ప్రతినిధి): మండలంలో అమ్మక్కపేట్ నుండి డబ్బా వైపు వెళుతున్న అనుమతి లేకుండా 2 ఇసుక ట్రాక్టర్ లు ను పట్టుకొని తహశీల్దార్ కార్యాలయం నందు అప్పగించారు. ఆర్ ఐ భూమేశ్ , వీఆర్వో విజయ్, వీఆర్ఏ లు కైలాష్, ఉదయ్ రాములు, ఉన్నారు. ఈ ట్రాక్టర్ లు మెట్ పల్లి కి చెందిన పుదరి నర్సాగౌడ్ ట్రాక్టర్లుగా గుర్తించారు.

## గుడిసె దగ్ధమై జీవనాధారం కోల్పోయిన కుటుంబానికి అండగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 04( ప్రజా పాలన ప్రతినిధి): మండలంలో ఎర్రండి గ్రామంలోని వడ్డెర కాలనీలో అల్లకుంట ఎల్లయ్య వారి కుటుంబం నివశిస్తున్నా గుడిసె ప్రమాదవశాత్తు కాలిపోయి తృటిలో ప్రాణాపాయం నుండి తప్పించుకున్నారు.కానీ వారి సామాన్లు,బట్టలు,మంచాలు, బియ్యం,బాషన్లు,వాళ్ళ అబ్బాయి సర్టిఫికేట్స్, పాస్ పోర్ట్ మరియు అన్ని వస్తువులు కాలి బుడిదగా అయిపోయయి.ఇప్పుడు ఆ కుటుంబానికి ఎలాంటి జీవనాధారం లేక చెట్టుకింద నివశిస్తున్నారు. అలాంటి కుటుంనికి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వారు అండగా ఉంటూ వంట సామగ్రి,బట్టలు,దుప్పట్లు, ఇతర నిత్యావసర వస్తువులు సుమారు 5000 రూపాయల విలువైన వస్తువులు అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ బట్టు శేఖర్,నాయకులు బాశెట్టి గణేష్, కల్లెడ గంగాధర్,దాసరి గంగానర్సయ్య,నల్లపు బుచ్చన్న,తదితరులు పాల్గొన్నారు..ఇంతటి ఆదర్శవంతమైన సేవాకార్యక్రమానికి పూనుకున్నా ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ వారికి గ్రామస్తులు,కాలనీవారు కృతజ్ఞతలు తెలిపారు..

## ఎస్సి కార్పోరేషన్ ఎదుట బిజేపి దళిత మోర్చా ధర్నా

జగిత్యాల, అగష్టు 04 (ప్రజాపాలన ప్రతినిధి): రాజ్యాంగ బద్దంగా దళితులకు చెందాల్సిన ఎస్సి రుణాలు, ఎస్సి సబ్ ప్లాన్ నిధులు దళితులకు ఇవ్వాలని బిజేపి దళిత మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. భారతీయ జనతాపార్టీ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొత్త బాషా పిలుపు మేరకు బుధవారం ఎస్సి కార్పోరేషన్ ఎదుట బిజేపి దళిత మోర్చా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎస్సి కార్పోరేషన్ రుణాలకై దరఖాస్తు చేసుకొంటే ప్రభుత్వం దళితులకు ఇవ్వకుండా అన్యాయం చేస్తోందని, దళితుల అభివృద్ధికి కేటాయించవలసిన ఎస్సి సబ్ ప్లాన్ నిధులు దారిమళ్ళిస్తోందని అవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షులు అలగుర్తి లక్ష్మినారాయణ స్వామి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఎస్సి కార్పోరేషన్ రుణాలను వెంటనే విడుదల చేయాలని అర్హులైన దళితులకు రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే అందోళనలను దశలవారీగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దొనకొండ నరేష్, జిల్లా పట్టణ అధ్యక్షులు నక్క జీవన్, రూరల్ మండల అధ్యక్షులు తరాల మహేష్, ధర్మపురి మండల అధ్యక్షులు కడారి గంగాధర్, పెగడపల్లి మండల అధ్యక్షులు రాచర్ల అంజి, వెల్గటూర్ మండల అధ్యక్షులు మల్లేశం, మెట్ పల్లి మండల అధ్యక్షులు అభిలాష్, కోరుట్ల మండల అధ్యక్షులు వెంకటస్వామి, శ్రీనివాస్, రమేష్, గంగాధర్, రాజేష్, తిరుపతితోపాటు పలువురు వున్నారు.

## కాలనీలో పార్క్ గురించి కమిషనర్ కు వినతి

బాలాపూర్: ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: విశాఖ నగర్ ఫేస్ టు 128 సర్వే నెంబర్ లో పార్క్ కావాలని అధికారులకు వివరించారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగు రామ్ రెడ్డి కాలనీ వాసుల ఆధ్వర్యంలో కార్పొరేషన్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ.... విశాఖ నగర్ ఫేస్-2 , 128 సర్వే నెంబర్ పద్దెనిమిది వందల గజాల ఉన్న స్థలంలో సుందరీకరణగా చిల్డ్రన్స్ పార్క్ చేయమని కాలనీ సభ్యులతో బుధవారం నాడు వినతి అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ నగర్ కాలనీ ప్రెసిడెంట్ వై రవీందర్, చిత్రం నాయక్, పి. చంద్రయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# డివైయఫ్ఐ రాష్ట్ర నూతన కమిటీ సభ్యుడిగా మద్దాల ప్రభాకర్

మధిర ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య తెలంగాణ రాష్ట్ర సభ్యుడిగా మద్దాల ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విజయవంతంగా నల్లగొండ జిల్లా చిట్యాలలో ముగిసిన డివైయఫ్ఐ రాష్ట్ర 2వ మహాసభలు. యువజన, విద్యార్థి, ప్రజా సమస్యలపై పలు తీర్మానాలు ఆమోదం. ఆగష్టు 1,2 ఆదివారం, సోమవారం తేదీలలో నల్గొండ జిల్లా చిట్యాలలో జరిగిన డివైయఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 2వ మహాసభలో డివైయఫ్ఐ నూతన రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఖమ్మం జిల్లా మధిర మండలం, తొండలగోపవరం గ్రామానికి చెందిన లిమద్దాల ప్రభాకర్‌లి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మధిర మండలంలోని తొండలగోపవరం గ్రామానికి చెందిన మద్దాల ప్రభాకర్ విద్యార్థి దశలో విద్యార్థి సంఘమైన ఎస్ఎఫ్ఐలో విద్యార్థుల సమస్యలపై పని చేశారు, యువకుల, ప్రజా సమస్యల పరిష్కరానికై నిత్యం పోరాడుతూ విద్యార్థి ఉద్యమంలో అనంతరం యువకుల, నిరుద్యోగుల, ప్రజా సమస్యల పరిష్కరనికై పోరాడుతూ ప్రస్తుతం ఖమ్మం జిల్లా ప్రధాన అధ్యక్షుడుగా నేడు ఖమ్మం జిల్లా నుండి డివైయఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా లిమద్దాల ప్రభాకర్‌లి ఎన్నికైయ్యాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్యాలలో డి. వై. యఫ్. ఐ రాష్ట్ర 2వ మహాసభలు విజయవంతంగా జరిగాయని, మహాసభల ముగింపు సందర్భంగా నిరుద్యోగ బహిరంగ సభ నిర్వహించడం జరిగింది ఈ మహాసభలకు ముఖ్య అతిదులుగా డివైయఫ్ఐ అఖిల భారత కార్యదర్శి లిఅభయ్ ముఖర్జీలి , యమ్. యల్. సి లినర్సిరెడ్డి గార్లులి పాల్గొన్నారని ఆయన తెలిపారు. భవిష్యత్ కార్యక్రమాలపై రూపకల్పన చేయడం జరిగిందని ఆయన అన్నారు.

ఇవే మహాసభల తీర్మానాలు:

రాష్ట్ర మహాసభలో నేడు విద్యార్థులు, యువత, నిరుద్యోగులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరనికై పలు తీర్మానాలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రధానంగా నిరుద్యోగులకు ఉద్యోగాల నోటిఫికేషన్, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని తీర్మానం, విద్య, వైద్యం లను ప్రైవేట్, కార్పొరేటికరణ చేయడానికి వ్యతిరేకంగా తీర్మానం, స్థానిక సంస్థలో, పరిశ్రమలలో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని తీర్మానం, ప్రతి మండల, నియోజకవర్గ కేంద్రాల్లో యువతకు మినీ స్టేడియంలను ఏర్పాటు చేయాలని తీర్మానం, అమ్మాయిలు, మహిళలపై జరుగుతున్న దాడులనకు, అత్యాచారాలకు వ్యతిరేకంగా అరికట్టాలని తీర్మానం ఇంకా అనేక సమస్యలపై తీర్మానాలు చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్ లో మహాసభలో తీసుకున్న తీర్మానాలపై, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరనికై రాజీలేని పోరాటాలు చేసేందుకు ఈ రాష్ట్ర మహాసభలో తీర్మానాలు జరిగినట్లు ఆయన తెలిపారు.

ప్రభాకర్ ఎంపిక పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు.

## స్నేహితుడి కూతురి వివాహానికి ఫర్నిచర్ అందజేత

జిన్నారం,ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి:స్నేహితుడి కూతురి వివాహానికి మానవత్వంతో ముందుకు వచ్చి పెళ్లి కి కావాల్సిన సుమారు 60వేల రూపాయల విలువైన ఫర్నిచర్ ను అందించారు. జిన్నారం మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు బుక్క వెంకటేష్ కూతురు వివాహానికి కిష్టయ్య పల్లి గ్రామానికి చెందిన బస్సెట్టిగారి సంధ్య వేణు దంపతులు విలువైన ఫర్నిచర్ వెంకటేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. స్నేహితుడి కుటుంబం కష్టాల్లో ఉందని తెలుసుకున్న క్లాస్మేట్ వేణు, పెళ్లికి అండగా నిలిచారు. పెళ్లికి కావాల్సిన ఫర్నిచర్ సామాగ్రిని మంగళవారం స్వయంగా అందజేశారు. మిత్రుడు వెంకటేష్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ అన్ని రకాల సాయంగా ఉంటానని హామీ ఇచ్చారు. మనకెందుకులే అనుకోకుండా దాతృత్వాన్ని చాటుతూ కుటుంబానికి పెద్ద దిక్కుగా మారారు. వారి సహాయ సహకారాలకు వెంకటేష్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |

## దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలతో బోనాల ఉత్సవాలు ప్రారంభం

గుమ్మడిదల,ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలో దుర్గమ్మ బోనాల ఉత్సవాలు అర్చకుల వేదమంత్రోత్సవాలతో గణపతి పూజ, నవగ్రహాల పూజ, అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, హోమం,పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు అంగరంగవైభవంగా నిర్వహించారు. అనంతరం వంశపర్యంపర పొచ్చుగారి వంశీయుల ఆధ్వర్యంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు, ఒడి బియ్యాలు సమర్పించి, గొర్రె పొట్టేళ్లతో ఫలహారం బండి, పోతారాజుల విన్యాసాలతో గ్రామ పురవిద్దులో కన్నుల పండుగ ఊరేగింపు సాగింది, అనంతరం మహిళ భక్తులు దుర్గమ్మ అమ్మవారికి బోనాలను, ఒడిబియ్యలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిమ్ముల నర్సింహారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు మద్దుల బాల్ రెడ్డి,కమిటీ ఉపాధ్యక్షులు కాలకంటి రవీందర్ రెడ్డి,పుట్ట నర్సింగరావు,రామగౌడ్,ఆకుల సత్యనారాయణ ప్రధానకార్యదర్శి సూర్యనారాయణ,కోశాధికారి ప్రకాష్ రెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మల్లారెడ్డి,ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు శ్రావణ్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, పాలక వర్గం సభ్యులు ఉప సర్పంచ్ మొగులయ్య,ఎంపిటిసి పద్మ కొండల్ రెడ్డి, వార్డు సభ్యులు ఆకుల ఆంజనేయులు,అతినారం రాము, పొచ్చుగారి చంద్రారెడ్డి, శ్రీనివాసరెడ్డి, దేవేందర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, కృష్ణారెడ్డి,పాపిరెడ్డి,రవీందర్ రెడ్డి, కుమ్మరి రాజు,గ్రామ పెద్దలు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు

## ఎల్ఐసి వారి సహకారంతో ప్రయాణ ప్రాంగణం నిర్మాణం : ఎంపీటీసీ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి

గుమ్మడిదల,ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి:గుమ్మడిదల మండలంలోని హైదరాబాద్ నుండి నర్సాపూర్ వెళ్లే రహదారి పై ఉన్న నల్లవెల్లి గ్రామ శివారులో నూతన బస్టాండ్ షెడ్ ఎల్ఐసి మెదక్ వారి సహకారంతో కొత్తపల్లి గ్రామానికి చెందిన సూరారం మహేష్ ఎల్ఐసి ఏజెంట్ నిర్మాణం చేశారు, ఇట్టి కార్యక్రమానికి నల్లవెల్లి సర్పంచ్ దోమదుగు శంకర్, ఎంపీటీసీ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎంపీటీసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ ప్రభుత్వ రంగా సంస్థ ఎల్ఐసి మెదక్ బ్రాంచ్ వారు గ్రామానికి సహాయ సహకారాలు అందించడం చాలా సంతోషకరమని, ప్రజల సౌకర్యార్థం బస్టాండు నిర్మించడం అభివృద్ధిలో భాగమేనని ఆయన అన్నారు, అదేవిధంగా గతంలో కొత్తపల్లి గ్రామంలో బస్సు షెడ్ నిర్మాణం చేపట్టిన విషయం గుర్తు చేశారు. ఎల్ఐసి ఆఫీసర్ డీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి జీవితంలో ఎల్ఐసి పాలసీలు ఉండాలని జీవితం జీవితం అనంతరం నేటి పొదుపు రేపటి గొప్ప శక్తిగా మారుతుందని ప్రతి ఇంటికి ఎల్ఐసి పాలసీలు చేసి వారి యొక్క జీవనాన్ని మెరుగుపరుచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మెదక్ ఎల్ఐసి బ్రాంచ్ వారు బస్సు రోడ్డు నిర్మాణం కోసం యాభైవేల రూపాయలు సహాయం అందించడం జరిగిందని కొత్తపల్లి లో గల ఎల్ఐసి ఏజెంట్ సూరారం మహేష్ మరో 70 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి లక్షా ఇరవై వేల రూపాయలతో నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సూరారం మహేష్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమానికి నాగిరెడ్డి గూడెం సర్పంచ్ హనుమంత్ రెడ్డి,నల్లవెల్లి ఉప సర్పంచ్ కొరివి శంకర్, వార్డు సభ్యులు రామా గౌడ్, సదానంద,భవాని, జయమ్మ,శంకర్,ఫయాజ్ షరీఫ్, శివ కుమార్,సత్యమ్మ, లావణ్య,తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఉన్న, ఎలాంటి షరతు లేకుండా ఎస్సీ కార్పొరేషన్ నిధులు విడుదల చేయాలి

బాలాపూర్: ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: ఎస్సీ కార్పొరేషన్ నిధులు ఎలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాకు బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా పిలుపుమేరకు జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షులు బాచ్చిగాళ్ల రమేష్ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల నుంచి ఎస్సీ కార్పొరేషన్ నిధులు ఎలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి పాల్గొని ఎలాంటి షరతులు లేకుండా పెండింగ్ ఉన్న వెంటనే ఎస్సీ కార్పొరేషన్ నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఇంచార్జ్ మనోహర్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర మీడియా కన్వీనర్ కొంద్రు పురుషోత్తం, ఎస్సీ మోర్చా సఫాయి కర్మచారి జాయింట్ కన్వీనర్ గడ్డం వెంకటేష్, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు గుర్రం మల్లారెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా కోశాధికారి చిత్రం నరేష్, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి కుంటి భాస్కర్, కార్పొరేషన్ ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు కొప్పుల శ్రీనివాస్ రావు, బీజేయం నాయుడు గుర్రం వంశీ రెడ్డి, శ్రీకాంత్ మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మపాలు అమృతంతో సమానం

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి అమ్మపాలు అమృతంతో సమానం,శిశువుకు సంపూర్ణ ఆహారమని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య పర్యవేక్షకుడు నాశబోయిన నరసింహ అన్నారు. బుధవారం వెల్వర్తి ఆరోగ్య ఉప కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తల్లులకు తల్లి పాల ప్రాముఖ్యత గురించి వివరించారు. తల్లిపాలు కల్తీ లేనివి, ఖరీదు కట్టలేనివనీ,ఏ కాలమైనా,ఏ రుతువైనా,ఎప్పుడైనా అనుక్షణం బిడ్డకు అందుబాటులో ఉంటాయన్నారు. తల్లిపాలు బిడ్డకు సులభంగా జీర్ణమయ్యే విలువైన పోషకాల గనిగా,శిశువు పుట్టిన గంటలోపే ముర్రిపాలు తప్పక పట్టించాలన్నారు. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు తప్ప ఏ ఇతర పదార్థాలు ఇవ్వకూడదన్నారు. తల్లిపాలు బిడ్డకు మొదటి వ్యాధి నిరోధక టీకా లాగా పనిచేస్తుందన్నారు. సీసా పాలు తాగే పిల్లల కన్నా తల్లిపాలు తాగే పిల్లలు బలంగా ఉంటారన్నారు. తల్లిపాలలో మాంసకృత్తులు,ఏ,బి,కె. విటమిన్లు ఉంటాయన్నారు. పాలిచ్చే తల్లులకు రొమ్ము మరియు గర్భాశయ క్యాన్సర్లు రావన్నారు. ఆరునెలల వరకు కేవలం తల్లిపాలు తాగించాలని,ఆ తర్వాత అనుబంధ పోషకాహారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఎచ్.ఒ. మురళీధర్,ఎచ్.ఇ.ఒ.గణేష్,హెల్త్ అసిస్టెంట్లు ఎం.జానకి రాములు,ఎ. సాలమ్మ,ఆశా కార్యకర్తలు లక్ష్మి,నరసమ్మ,నమ్రత,లక్ష్మి, గర్భిణిలు,బాలింతలు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ పార్లమెంటు ముట్టడి

వలిగొండ ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: పెంచిన పెట్రోల్,డీజిల్, గ్యాస్,ధరలకు నిరసనగా యూవజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు బి.వి శ్రీనివాస్ పిలుపు మేరకు 5 వ తేదిన యూవజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఛలో డిల్లీ కార్యక్రమంలో భాగంగా పార్లమెంట్ ముట్టడి కి తెలంగాణ నుండి బుధవారం ఉదయం యూవజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి మరియు యూవజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వెలిమినేటి సురేష్ ఢిల్లీ కి బయల్దేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలు సామాన్యుడి నడ్డి విరిచే లా ఉన్నాయని,కరోనా కష్ట కాలంలో ప్రజలకు అండగా ఉండాల్సిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ధరలు పెంచుతూ సామాన్యుడి పై మరింత భారం పెంచుతున్నారు అని అన్నారు. నరేంద్రమోడి నిరంకుశ పాలనన,ఆయన అనుసరిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలను ఖచ్చితంగా ఎండగడుతామని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం గద్దె దిగే రోజులు దగ్గర పడ్డాయని కేంద్రంలో రాబోతుంది కాంగ్రెస్ ప్రభుత్వమే అని వారు అన్నారు.

## ఎస్ఐని విధుల నుంచి తప్పించాలి : దళిత నాయకులు తక్కెళ్ళ సంజీవ

వలిగొండ ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: జీవితంలో ఎన్నో అవరోధాలను ఎదుర్కొని ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో ఎస్సై ఉద్యోగాన్ని పొంది ట్రైనింగ్ లో ఉన్న దళిత ట్రైనీ ఎస్ఐ ని పైన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో అత్యాచారానికి ప్రయత్నించినా కీచక ఎస్సై పి.శ్రీనివాస్ రెడ్డిని పూర్తిగా విధుల నుంచి తొలగించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని టిఆర్ఎస్ పార్టీ జిల్లా దళిత నాయకులు తక్కెళ్ళ సంజీవ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు అంటేనే సమాజంలో నేటికీ వివక్ష ఉందని,దీనితోనే ప్రతి రోజు ఏదో ఒక చోట దళితుల పైన దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కీచక ఎస్సై పై పడే శిక్ష తో దళితుల పై అత్యాచారాలు,దాడులు చేయాలనుకునే వారికి ఒంట్లో వణుకు పుట్టాలి అని ఆయన అన్నారు. ప్రభుత్వం ఎన్నో విధాలుగా మహిళలకు రక్షణ కల్పించడానికి ప్రయత్నాలు చేస్తున్నా ఇలాంటి ఉన్నత వర్గాల అరాచకాలకు అంతు లేకుండా పోతుందని ఆయన విమర్శించారు. ఎస్సీ,ఎస్టి, దళిత వర్గాల రక్షణ కొరకు ఉన్న చట్టాలను కఠినంగా అమలు చేసి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

### బౌద్ధం - సోషలిజం

# సోషలిజం అంటే ఏమిటి?

**- బి ఎస్ రాములు**

సెల్: 8331966987

**(ఇరవై తొమ్మిదవ భాగం)**

సోవియట్‌లోని సోవియట్ వ్యవస్థ, చైనాలోని కమ్యూన్ వ్యవస్థ మన దేశంలోని జిల్లా పరిషత్తుల, పంచాయితీ, మండల వ్యవస్థల ఏర్పాటుకు స్ఫూర్తినిచ్చింది. ఇపుడున్న శాఖలతో పాటు అన్ని రకాల ప్రభుత్వ శాఖలు వీటి అదుపులో పని చేస్తే ఎలా వుంటుందో అదే కమ్యూన్ నమూనా. భూమిని జాతీయం చేస్తే యిదే దాదాపు పూర్తి కమ్యూన్ నమూనా అనవచ్చు.

అంబేద్కర్ నమూనా సోషలిజాన్ని పరిశీలించే ముందు మరికొన్ని చారిత్రకాంశాల్ని పరిశీలించాల్సి ఉంది. మార్క్స్ పీడిత వర్గాలకు పాలక వర్గాలతో విరుద్ధాంశాల మధ్య గల ఐక్యతను వదిలేశాడు. అనగా వైరుధ్యంలోని ఐక్యత – ఘర్షణల్ని రెంటిని కాకుండా ఘర్షణ ఒకదాన్నే ఆచరించాడు. పాలకవర్గాలతో ఐక్య సంఘటన కట్టడంలో మావో బాగా కృషి చేశాడు. మావో చేసింది రైటే, అంబేద్కర్ చేసింది కొందరికి తప్పుగా కనబడ్డంలో అగ్రకుల దృక్పథం తప్ప మరేమీ లేదు. పాలకవర్గాలతో ఐక్యత పోరాటాన్ని మావో కన్నా సమగ్రంగా అన్ని స్థాయిల్లో చర్చించాడు అంబేడ్కర్. మావో ప్రధానంగా రాజకీయ, ఆర్థిక పోరాట రంగాల్లో ఐక్య సంఘటనకు ప్రాధాన్యత యిచ్చాడు. అంబేద్కర్ దాన్ని అన్ని రంగాల్లో విస్తరించాడు. అంబేడ్కర్ భారతరాజ్యాంగం రాయడం అనేది పాలకవర్గాల్తో పీడిత వర్గం ఐక్య సంఘటన కట్టడం యొక్క ఒక అత్యున్నత రూపం.

మావోలాగా అంబేడ్కర్ 1976 దాకా బతికి వుంటే ప్రపంచ చరిత్ర ఎలా వుండేది? అప్పుడు అంబేడ్కర్ ప్రపంచ చరిత్రను ఎలా అధ్యయనం చేసేవాడు? ఇవి అంబేడ్కరిజాన్ని ఎదిగించడానికి ఉపయోగపడే ప్రశ్నలు. అంబేడ్కర్ చనిపోయాక అంబేడ్కరిజానికి ఉన్నతస్థాయి నాయకత్వం లోలోపించింది. అందువల్ల పై ప్రశ్నలు వేసికోవాల్సి వస్తున్నది. స్టాలిన్ భారతదేశ జాతీయోద్యమాన్ని సరిగ్గా అధ్యయనం చేయలేక పోయాడు. కమ్యూనిస్టు అగ్రకుల కుర్రాళ్లు చెప్పే సెకండ్‌హాండ్ సమాచారం మీద ఆధారపడినట్టున్నాడు. ప్రత్యక్షంగా పరిశీలించి వుంటే యింత సుదీర్ఘకాలం అంబేడ్కర్ లాంటి శక్తులతో, కొమురం భీం వంటి శక్తులతో ఏ మాత్రం ఐక్య సంఘటన కట్టకుండా కాంగ్రెస్‌తో షరీకై ఎందుకు పని చేస్తున్నారని ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నిషేధానికి గురైనపుడు దాని ప్రభావం మరో తీరుగా వుండేది. దళిత శక్తులు, విప్లవ శక్తులు బలమైన శక్తిగా ఎదిగి దళిత నాయకత్వం గొప్పగా అభివృద్ధి అయి వుండేది. బి.సి. రిజర్వేషన్లు 1932 పూనా పాక్టు నుండి కాకపోయినా, 1940లోపే సాధించి వుండేవాళ్లు.

ప్రపంచ యుద్ధాలు తెచ్చిన అభద్రతా భయం, లెనిన్ నిర్మించిన పార్టీ నిర్మాణ సూత్రాలు, మార్క్సిజం చూపిన సోషలిస్టు నమూనా కలిసి స్టాలిన్‌ను అప్రజాస్వామికంగా మారేట్టు చేశాయి. సోవియట్ ప్రజలు కూడా అందువల్లే దాన్ని సహించారనుకోవచ్చు. అంబేడ్కర్ స్టాలిన్ అప్రజాస్వామికాన్ని యీసడించుకున్నాడు. అందువల్ల అంబేడ్కర్ మావోపట్ల కనబరిచే ఆసక్తిని స్టాలిన్ పట్ల కనపరచలేకపోయాడు. అయితే స్టాలిన్ (కాలంలో) ప్రవేశపెట్టిన విద్యావిధానం, ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి సామాజిక న్యాయంతో కూడిన అభివృద్ధి సోషలిస్టు సంస్కృతి నిర్మాణం, తదితర విషయాలను అంబేడ్కర్ స్వీకరించాడు. కొన్ని అంశాలను స్వయంగా అభివృద్ధి పరిచాడు. ఇటీవలి దాకా భారతదేశంలో ప్రతిపాదించిన మార్క్సిస్టుల సోషలిజంలో దళిత దృక్పథం, స్త్రీవాద దృక్పథం లేకపోయింది. అవి వుండివుంటే ఎలా ప్రవర్తించి వుండేవి అని అంచనా వేయడం నేటి ఆచరణకు ఎంతగానో ఉపకరిస్తుంది. అంబేడ్కర్ 1976 దాకా బతికి వుంటే 1950లో గానీ, 1967లో గానీ (సగం రాష్ట్రాల్లో ప్రతిపక్షాలు అధికారంలో వచ్చిన కాలం అది) భారత ప్రధానమంత్రి అయివుంటే చైనా భారతదేశ సంబంధాల్లో ఎన్నో మార్పులు వచ్చేవి. మావో, అంబేడ్కర్‌లు పరస్పర అవగాహన క్రమంలో యిరువురూ మారి వుండేవాళ్లు, తద్వారా చైనాలో, మనదేశంలో వివిధ రంగాల్లో గణనీయమైన మార్పులు వచ్చివుండేవి. సోషలిస్టు ప్రజాస్వామ్యం గురించి మావో, అంబేడ్కర్‌ల అభిప్రాయాలు దగ్గరగా వుంటాయి. పాశ్చాత్య ప్రజాస్వామ్యం గురించి గోర్బచేవ్‌కున్న భ్రమలు అంబేడ్కర్‌కు లేవని చెప్పవచ్చు. అంబేడ్కర్ అబ్రహాం లింకన్ ప్రజాస్వామ్యానికిచ్చిన నిర్వచనంతో విభేదించాడు. లింకన్ దృష్టిలో ప్రజాస్వామ్యం అంటే "ప్రజల నుండి, ప్రజల యొక్క ప్రజల కొరకు". అంబేడ్కర్ దృష్టిలో ప్రజాస్వామ్యం అంటే అంతకన్నా ఉన్నత లక్ష్యాలు కలది. ప్రజాస్వామ్యం అంటే ఆయన దృష్టిలో ప్రజల సామాజిక, ఆర్థిక జీవితంలో మౌలిక మార్పులు తేవడం, అవి రక్తపాత రహితంగా విభేదాలు అధిగమమిస్తూ ప్రజల అంగీకారంతో వాటిని సాధించడం. అందుకు సైద్ధాంతికంగా, విద్యావిషయంగా, సాంస్కృతికంగా, సామాజికంగా ప్రజలను నిరంతరం అభివృద్ధి పరచడం. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రజలకు సౌకర్యాలతో పాటు జ్ఞానాన్ని అందిస్తూ ద్వారా పరస్పర సహకారం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ద్వారా సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక, రాజకీయ, శాంతియుత విప్లవాల ద్వారా సోషలిజాన్ని సాధించడం. కొందరు మార్క్సిస్టు, లెనినిస్టులకు ప్రజాస్వామ్యం అంటే ఎన్నికలే అంటూ ఎద్దేవా చేయడం పరిపాటి అయిపోయింది. అంబేడ్కర్ సోషల్ డెమోక్రసీని ప్రతిపాదించాడు. బాబాసాహెబ్ దృష్టిలో ప్రజాస్వామ్యం అంటే కలిసి బతికే విధానం. సమాజాన్ని ఏర్పరిచే ప్రజల సామాజిక సంబంధాల్లో ప్రజాస్వామ్యం యొక్క మూలాన్ని కనుక్కోవాలి. ఒక వ్యక్తి ఒకే విలువ, ఒకే ఓటు అనే తాత్త్విక భావన అన్ని రంగాల్లో ఆచరణకు తీసుకురావాలనేది అంబేడ్కర్ లక్ష్యం. ప్రపంచంలో దీన్ని మించిన సిద్ధాంతం యిప్పటికైతే లేదు. మావో, అంబేడ్కర్‌ల సిద్ధాంతాలను తులనాత్మకంగా అధ్యయనం చేస్తే ఒక విషయం బోధపడుతుంది. మావో సోషలిజానికి చేరే ముందు వ్యవసాయిక దేశమైన చైనాలో మధ్యంతరంగా ''నూతన ప్రజాస్వామిక విప్లవదశ''ను ప్రతిపాదించాడు. నూతన ప్రజాస్వామిక విప్లవానికి రైతుల్తో సహా కార్మిక వర్గం నాయకత్వం వహిస్తుందని అది మరో రక్తపాత విప్లవం అవసరం లేకుండానే సోషలిజంలోకి పరివర్తన చెందుతుందని మావో ప్రతిపాదన. నక్సలైట్లు యిది మన దేశానికి కొద్ది మార్పులతో వర్తిస్తుందని స్వీకరించారు.

నూతన ప్రజాస్వామిక విప్లవం అంటే కార్మికవర్గ నాయకత్వంలో వేగవంతం చేసే పెట్టుబడిదారీ విప్లవం. వ్యవసాయ కమతాల్ని సమిష్టి కమతాలుగా మార్చడం, మౌలిక పరిశ్రమల్ని ప్రభుత్వరంగంలో నెలకొల్పడం, పెట్టుబడిదారీ అభివృద్ధిని వేగవంతం చేయడం, వ్యవసాయంపై గల జనాభా ఒత్తిడిని తగ్గించి, నూతన వృత్తులకు తరలించడం, పంట దిగుబడి పెంచడం, అవసరమైన రంగాలకు సబ్సిడీ యివ్వడం, స్థూలంగా యిదీ ఆర్థిక కార్యక్రమం. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఒక ప్రఖ్యాత అర్థశాస్త్రవేత్తగా అంబేడ్కర్ వీటిని తక్షణ కర్తవ్యాలుగా 1919లోనే పేర్కొనడం. ప్రపంచ అర్థశాస్త్రానికి అంబేడ్కర్ చేసిన చేర్పు ఎంతో వుందని చాలా మందికి తెలియదు. అందుకే కాబోలు అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 1992 జనవరి 17, 18 తేదీల్లో అంబేడ్కర్ తత్త్వశాస్త్రంపై దాదాపు 20 అంశాల్తో యు.జి.సి. సెమినార్ నిర్వహించి ఎన్నో విషయాలు వెలుగులోకి తెచ్చింది. ఇక్కడ చర్చిస్తున్న అంశాలు చాలా మేరకు అందులోనివే.

**(తరువాయి భాగం వచ్చే సంచికలో)**

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

పాలేరు ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: కూసుమంచి మండలం జీళ్ళచేరువు గ్రామంలో పాలేరు నియోజకవర్గం %మీూా% కందాల ఉపేందర్రెడ్డి సూచనలు మేరకు ఖమ్మం జిల్లా .DCCB. డైరెక్టర్ ఇంటూరి శేఖర్.ద్వారా సీఎం సహాయనిధి చెక్కులను నాగమ్మ అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద 26 వేల రూపాయల అందజేశారు మరియు వీరభద్రంనికి 12 వేల రూపాయలు చెక్కును అందజేసినారుఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సర్పంచ్ కొండ సత్యం, ఆఫీస్ పాషా, కొండ వెంకన్న, బొమ్మగాని మూతశం, గోపగాని వీరబాబు, బొమ్మగాని వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి: డివైఎఫ్ఐ

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే జాబ్ క్యాలెండర్ ను వెంటనే ప్రకటించాలని డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు వడ్డేమాను మధు,ద్యానబోయిన యాదగిరి లు డిమాండ్ చేశారు.బుధవారం డివైఎఫ్ఐ జిల్లా కమిటీ పిలుపు మేరకు జాబ్ క్యాలెండర్ను ప్రకటించాలని ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా మండలంలో అరూర్ చౌరస్తా లో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మధు,యాదగిరి లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఉద్యోగాల భర్తీ హామీ,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అమలుకు నోచుకోలేదని ప్రతి ఎన్నికల్లో నిరుద్యోగాన్ని తగ్గిస్తామని ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటనలు చేసి ఎన్నికలు ముగిసిన తర్వాత నిరుద్యోగులను విస్మరిస్తున్నారని విమర్శించారు.ప్రభుత్వం వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని కేరళ తమిళనాడు తరహాలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల నాయకులు ఈర్ల నవీన్,వేముల జ్యోతిబసు, బొడ్డుశివ,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలపై జిల్లా పరిషత్ లో నిలదీసిన ఎంపీపీ సద్ది ప్రవీణ విజయ భాస్కర్ రెడ్డి

గుమ్మడిదల, ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి:జడ్పి సమావేశంలో పలు సమస్యలు పరిష్కరించాలని అధికారులు నిలదీసిన ఎంపీపీ సద్ది ప్రవీణ, గుమ్మడిదల గ్రామంలోని 109 సర్వే నెంబర్లు గల ప్రభుత్వ భూమిలో సాగుచేసుకుంటున్న రైతులకు ఎలాంటి రైతుబంధు రైతు బీమా పట్టా పాస్ బుక్ లేకపోవడం, అలాగే అన్నారం గ్రామంలోని సర్వే నెంబర్ 261లో 2021సంవత్సరం లో117 మంది రైతులకు ఒకోక్కరకి ఎక్కారం చొప్పున కేటాయించిన వారికి రికార్డులు ఆన్లైన్ లో చేర్చకపోవడం తో పట్టా పాస్ బుక్ లేక,రైతుబందు లేదు,అదేవిధంగా నాగిరెడ్డి గూడెం గ్రామంలోని రైతులకు భూమి పట్టా పాస్ పుస్తకాలు లేక,రైతు బంధు రాక, రైతులు నష్టపోతున్నారని జిల్లా కలెక్టర్ సాక్షిగా రైతులకు న్యాయం జరిగే విధంగా జిల్లా సమావేశంలో గుమ్మడిదల ఎంపీపీ సద్ది ప్రవీణ విజయ భాస్కర్ రెడ్డి అధికారులను నిలదీశారు. త్వరలో రైతులకు న్యాయం జరిగే విధంగా కార్యాచరణ చేపట్టి పట్టా పాస్ పుస్తకాలు వారికి ఉన్న స్థానంలో పొజిషన్ లను చూపించి రైతు బంధు రైతు బీమా వారి ఖాతాలో జమ అయ్యే విధంగా చూడాలని ఆమె కోరారు. ఈ మూడు గ్రామాలలో రైతులు ఎవరైనా అకస్మాత్తుగా చనిపోతే రైతు బీమా అందక కుటుంబం రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అలాగే పట్టాదార్ పాస్ పుస్తకాలు లేక చనిపోయిన రైతులకు కూడా రైతు బీమా అందే విధంగా చూడాలని ఆమె కోరారు.సమస్యాత్మకం ఉన్నా ఈ మూడు గ్రామాలలో రైతులకు భూ సర్వే చేసి వారి భూమిని చూపించి మిగిలిన భూమిని ప్రకృతి వనాలు కోసం, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు,వసతి గృహాలు, ఏర్పాటు కోసం కేటాయించి మండల అభివృద్ధికి సహకరించాలని ఎంపీపీ కోరారు.

## బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి: వికారాబాద్ ఏడిఏ వినోద్ కుమార్

వికారాబాద్ బ్యూరో 04 ఆగస్ట్ ప్రజాపాలన : ప్రభుత్వ విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగికి స్థాన చలనం తప్పనిసరి అని వికారాబాద్ ఏడిఏ వినోద్ కుమార్ అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలో గల యెన్నేపల్లిలోని బంక్వెంట్ హాల్లో వికారాబాద్ ఏఓగా విధులు నిర్వహించి నవాబ్ పేట్ మండల ఏఓగా స్థాన చలనమైన ప్రసన్నలక్ష్మికి విత్తనాలు మందులు విక్రేతల దుకాణాదారులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ.. వ్యవసాయదారులకు నాణ్యమైన విత్తనాలు, మందులను విక్రయించాలని కోరారు. విధులు నిర్వహిస్తున్నప్పుడు ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సమన్వయంతో సామరస్యంగా పరిష్కరించాలని సూచించారు. విక్రయదారులు వ్యవసాయదారులతో సఖ్యతగా మెలగాలని విజ్ఞప్తి చేశారు. తోటి ఉద్యోగస్థులతో సోదరభావంతో వ్యవహరించాలని పేర్కొన్నారు. చేసే పనిలో నిజాయతీగా మసలుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఎదురుకావని హితవు పలికారు. సమస్యల పరిష్కారం గురించి వ్యవసాయ కార్యాలయానికి వచ్చే రైతుల పట్ల గౌరవ భావంతో ఆప్యాయంగా పలకరించాలని కోరారు. ఈ సమావేశంలో కాంతి రమేష్, చంద్రశేఖర్, షరీఫ్, అబ్దుల్ సత్తార్, ఎంఆర్ పెంటయ్య, బద్రీనాథ్, శ్రీకాంత్, వికారాబాద్ పట్టణ, మండల పరిధిలోని మందులు, విత్తనాలు విక్రయదారులు, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలిగా పెయ్యలగీత

హైదరాబాద్ ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: మాల మహానాడు నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలిగా పెయ్యలగీత ఏకగ్రీవ ఎన్నిక అయినట్లు తెలిపారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య నియామక పంత్రంను అందజేసినట్లు తెలిపారు. హైదరాబాదులోని మాలమహానాడు జాతీయ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నాడు జరిగినది. నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం తిరుమలగిరి మండలం కొంపల్లి గ్రామానికి చెందిన పెయ్యాల గీతను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపల్లి రవి ముఖ్య అతిథిగా హాజరైనారు. నల్గొండ జిల్లా అధ్యక్షులు మల్ల మధు బాబు ఆధ్వర్యంలో నియోజకవర్గ అధ్యక్షులు మాల లింగయ్య అధ్యక్షతన పేయ్యల గీతను ఏకగ్రీవంగా ఎన్నిక చేసి నియామక పత్రాన్ని అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణ అధ్యక్షురాలు పెరుమాళ్ళ ధనమ్మ ,త్రిపురారం మండల అధ్యక్షురాలు అంగరాజు స్వర్ణలత, దామరచర్ల మండల యూత్ నాయకులు బైరం గోపి తదితరులు పాల్గొన్నారు.

## పేదరికాన్ని తొలగించడమే లక్ష్యం: కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపినగర్ కాలనీ లో అర్హులైన లబ్ధిదారులకు శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల సంక్షేమ కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, రాష్ట్ర అభివృద్ధితో పాటు రాష్ట్రంలో ఉన్న పేదరికాన్ని తొలగించటం కోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టారని అందులోని భాగమే ఈ రేషన్ కార్డుల పంపిణీ కూడా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ తెరాస ఉపాధ్యక్షులు యాద గౌడ్, గోపినగర్ బస్తీ కమిటీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, విఆర్ఓ శంకరయ్య, డీలర్ అశోక్, సీనియర్ నాయకులు కలివేముల వీరేశం గౌడ్, ఆంజనేయులు, గణపురం రవీందర్, సుదర్శన్ రెడ్డి, మహేంద్ సింగ్, రాజు, సైదులు, నర్సింహులు, రఘు యాదవ్, రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ 'హైవే' లో మీర్జాపూర్ బూతు వాలా

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ తమ్ముడు ఆనంద్ దేవరకొండ హీరోగా హైవే అనే కొత్త సినిమా ఇటీవలే ప్రారంభం అయిన విషయం తెల్సిందే. కేవీ గుహన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడు. ఈ సినిమా చాలా విభిన్నమైన కాన్సెప్ట్ తో కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లుగా ఇటీవల చిత్ర యూనిట్ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ పేర్కొన్నారు. తప్పకుండా ఇది అందరు ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా ఉంటుందని వారు చెబుతున్నారు. ఈ సినిమా లో ఆనంద్ దేవరకొండకు జోడీగా మలయాళి ముద్దుగుమ్మ మానస రాధాకృష్ణన్ ను ఎంపిక చేశారు. తాజాగా ఈ సినిమాలో అభిషేక్ బెనర్జీ ఎంపిక అయ్యాడు. అభిషేక్ బెనర్జీ తెలుగు ప్రేక్షకులకు కొత్తవాడు. కాని ఆయన హిందీలో మంచి గుర్తింపు దక్కించుకున్నాడు. ఇప్పటి వరకు తెలుగు లో ఈయన నటించలేదు. కాని తెలుగు ప్రేక్షకులకు కాస్త అయినా మీర్జాపూర్ ద్వారా పరిచయం అయ్యాడు. ఓటీటీ వెబ్ సిరీస్ మీర్జా పూర్ లో ఈయన కీలక పాత్రలో నటించాడు. ఆ బూతుల వెబ్ సిరీస్ కు అన్ని చోట్ల కూడ మంచి స్పందన వచ్చింది. కనుక ఈయనకు నటుడిగా మంచి గుర్తింపు వచ్చింది. నటుడిగా ఉత్తరాదిన మంచి గుర్తింపు దక్కించుకున్న అభిషేక్ కు తెలుగు 'హైవే' లో ఛాన్స్ వచ్చింది. ఈ నటుడు ఆనంద్ దేవరకొండ సినిమాలో ఏ పాత్రను పోషించబోతున్నాడు అనే విషయం ఇంకా స్పష్టత రాలేదు. కాని ఈ సినిమా తర్వాత తెలుగు లో ఈయన బిజీ అవుతాడని మాత్రం యూనిట్ సభ్యులు చెబుతున్నారు. మొత్తానికి తెలుగు లోకి ఉత్తరాది నుండి మరో స్టార్ రాబోతున్నారు. గతంలో వచ్చిన పలువురు మంచి విజయాలను దక్కించుకున్నారు. కనుక ఈయన కూడా తప్పకుండా విజయాన్ని సొంతం చేసుకుంటారనే నమ్మకంను అంతా వ్యక్తం చేస్తున్నారు. ఆనంద్ దేవరకొండ వరుసగా సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఇప్పటికే పుష్పక విమానంను చేసి విడుదలకు సిద్ధం చేసిన ఈయన హైవే సినిమాను కూడా ఇదే ఏడాదిలో విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నాడు.

## బ్రేకప్ తర్వాత కంటిన్యూగా సినిమాలు

తెలుగు లో నాని నటించిన కృష్ణగాడి వీర ప్రేమ గాథ సినిమాతో మెహ్రీన్ హీరోయిన్ గా పరిచయం అయ్యింది. మొదటి సినిమాతోనే జూనియర్ తమన్నా అన్నట్లుగా పేరు దక్కించుకున్న మెహ్రీన్ ఆ తర్వాత మంచి ఆఫర్లను దక్కించుకుంది. చిన్న సినిమాల్లో నటించినా కూడా పెద్ద సక్సెస్ లు ఈ అమ్మడికి దక్కాయి. 2017 లో ఏకంగా ఆరు సినిమాల్లో నటించి మోస్ట్ బిజీ హీరోయిన్ గా నిలిచింది. ఆ తర్వాత కూడా ఈమె సినిమాలు కంటిన్యూగా చేస్తూనే వచ్చింది. గడచిన రెండేళ్లుగా కాస్త ఈమె కెరీర్ డల్ అయినట్లుగా అనిపించింది. తెలుగు లో ఆఫర్లు రావడం లేదంటూ ఆ మధ్య పుకార్లు షికార్లు చేశాయి. కాని ప్రస్తుతం ఆమెకు టాలీవుడ్ లో పలు ఆఫర్లు చేతిలో ఉన్నాయి. తెలుగు లో ప్రస్తుతం ఎఫ్ 3 మరియు మంచి రోజులు వచ్చాయి సినిమా లను చేసింది. ఆ సినిమాలు త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి.ఆ మధ్య పెళ్లికి సిద్ధం అయ్యి వివాహ నిశ్చితార్థం కూడా చేసుకుంది. కాని కొన్ని కారణాల వల్ల వారి పెళ్లి క్యాన్సిల్ అయ్యింది. పెళ్లి క్యాన్సిల్ అయినప్పటి నుండి ఇప్పటి వరకు ఆమె మూడు నాలుగు సినిమాలకు ఓకే చెప్పిందనే వార్తలు వస్తున్నాయి. చిన్న సినిమాలకు మొన్నటి వరకు పెద్దగా ఆసక్తి చూపించని మెహ్రీన్ ఇప్పుడు మాత్రం వరుసగా చిన్న సినిమాల్లో నటించేందుకు గాను సిద్ధం అన్నట్లుగా సైన్ చేస్తోంది. ఒక వైపు పెద్ద సినిమాల్లో నటిస్తూనే అన్ని రకాల పాత్రలు చేసేందుకు కొత్త కొత్త కథలను ఎంపిక చేస్తున్నట్లుగా ఆమె చెప్పుకొచ్చింది. పెళ్లి క్యాన్సిల్ అయిన తర్వాత ఆమె డిప్రెషన్ కు వెళ్లకుండా చాలా పద్దతిగా కెరీర్ ను ప్లాన్ చేసుకుంటుంది. ఆమె వచ్చే ఏడాది మూడు నాలుగు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ సినిమాల వల్ల మెహ్రీన్ కు పెద్ద హీరోల సినిమాల్లో కూడా ఆఫర్లు వచ్చే అవకాశం ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి మెహ్రీన్ టాలీవుడ్ లో బిజీగా ఉంది. తెలుగు లో కాకుండా ఇతర భాషల సినిమాల నుండి కూడా ఈమెకు ఆఫర్లు వస్తున్నాయట. అయితే ఈమె ప్రథమ ప్రాముఖ్యత మాత్రం తెలుగు. టాలీవుడ్ సినిమాలను చేసేందుకు ఈమె ఎక్కువ ఆసక్తి చూపిస్తోంది.

## టాలీవుడ్ లోకి కొత్తగా మరో పెద్ద నిర్మాణ సంస్థ..!



ప్రస్తుతం టాలీవుడ్ లో పెద్ద ప్రొడక్షన్ హౌసెస్ అంటే ముందుగా అందరికీ గుర్తొచ్చేవి శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ – గీతా ఆర్ట్స్ – సురేష్ ప్రొడక్షన్స్ – వైజయంతీ మూవీస్ –యూవీ క్రియేషన్స్ – మైత్రీ మూవీ మేకర్స్ – అన్నపూర్ణ స్టూడియోస్ – లక్ష్మీ ప్రసన్న పిక్చర్స్ – 14 రీల్స్ – ఏకే ఎంటర్టైన్మెంట్స్ – సితార ఎంటర్టైన్మెంట్స్.. ఇలా మరికొన్ని సంస్థలు ఉన్నాయి. ఇప్పుడు వీటికి ధీటుగా నిలిచేలా టాలీవుడ్ లోకి మరో పెద్ద నిర్మాణ సంస్థ వస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో టాప్ బిజినెస్ మెన్ గా కొనసాగుతున్న ఔత్సాహిక వ్యాపారవేత్తలు.. ఇప్పుడు సినిమా మీద ప్యాషన్ తో చిత్ర నిర్మాణంలో అడుగుపెడుతున్నారు. 'భద్ర ప్రొడక్షన్స్' అనే నిర్మాణ సంస్థను ఏర్పాటు చేసి కంటెంట్ బేస్డ్ సినిమాలు మరియు విభిన్న తరహా చిత్రాలను రూపొందించాలని నిశ్చయించుకున్నారు. చిన్న మీడియం రేంజ్ సినిమాలతో పాటుగా భారీ బడ్జెట్ చిత్రాలను కూడా నిర్మించాలని సంకల్పించారు. ఈ క్రమంలో యంగ్ టాలెంట్ ని ఇండస్ట్రీకి పరిచయం చేయాలనే ఉద్దేశ్యంతో కొత్త నటీనటులకు సాంకేతిక నిపుణులకు అవకాశం కల్పించనున్నారు. ఇప్పటికే 'భద్ర ప్రొడక్షన్స్' బ్యానర్ పై కొన్ని ఆసక్తికరమైన ప్రాజెక్ట్ లను సిద్ధం చేసిన నిర్మాతలు.. ఈ రోజు బుధవారం ప్రొడక్షన్ నెం.1 ప్రాజెక్ట్ ని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఓ పోస్టర్ రిలీజ్ చేస్తూ ఇదొక న్యూ ఏజ్ థ్రిల్లర్ అని తెలిపారు. శ్రీనివాస్ రాజు దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. '100% లవ్' చిత్రానికి వర్క్ చేసిన వెంకట్ ప్రసాద్ ఈ మూవీకి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. గ్యారీ %దీఎ% ఎడిటింగ్ బాధ్యతలు స్వీకరించగా.. కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్నారు. ఇంకా పేరు ఖరారు చేయని ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఈ సినిమాకు సంబంధించిన నటీనటులు టెక్నిషియన్స్ ఇతర వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు.

## నా నటనకు పునాది పడింది ఆ సినిమాతోనే: విజయశాంతి

1983లో విడుదలై ఘన విజయం సాధించిన సినిమా నేటి భారతం. టి. కృష్ణ దర్శకత్వం వహించిన ఇందులో విజయశాంతి, సుమన్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈతరం పిక్చర్స్ పతాకంపై పోకూరి వెంకటేశ్వరరావు నిర్మించారు. నాగభూషణం, పి.ఎల్. నారాయణ, రాజ్యలక్ష్మి, ఎస్.వరలక్ష్మి తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. కె. చక్రవర్తి సంగీతం అందించిన ఈ సినిమా విజయశాంతి కెరీర్‌లో ఓ గొప్ప చిత్రంగా నిలిచింది. 1985లో హిందీలో హక్వీక్వత్గా, 1985లో తమిళంలో పుతియ తీర్పుగా రిమేక్ చేయబడింది. ఈ చిత్రం గురించి విజయశాంతి మాట్లాడుతూ..” నా నటనకు పునాది పడింది నేటి భారతం సినిమాతోనే. ఈ సినిమా దర్శకులు టి. కృష్ణ గారి మైండ్ సెట్‌కి, ఆయన ఆలోచనకి విజయశాంతి కరెక్ట్‌గా సూటవుతుందనే ఆయన అభిప్రాయం. వేరే హీరోయిన్‌తో చేయాలని లేదు. ఆయన అమెరికాలో ఉన్నప్పుడు చూడటానికి వెళ్ళాను. అక్కడ తన ఫ్యామిలీతో కలిసి నన్ను ఏలియన్స్ సినిమాకి తీసుకువెళ్ళారు. ఆయన ఆరోగ్యం అంత బాగోలేకపోయినా కూడా సినిమా చూపించి అమ్మా శాంతమ్మ ఆ అమ్మాయి చూశావా ఎలా ఫైట్స్ చేస్తుందో..ఒకరోజు నువ్వు కూడా చేయాలి అన్నారు. అలా నేటి భారతం సినిమాకి అప్పుడే బీజం పడింది. ఆయన నాకు ఒక అన్నగా.. ఒక గురువుగా చాలా కేరింగ్‌గా ఉండేవారు. ఎందుకో తెలీదు ..ఈ క్యారెక్టర్ మా శాంతమ్మనే చేయగలుగుతుంది అని చాలా నమ్మకంగా చెప్పేవారు. ప్రతి ఘటన సినిమాకి కూడా డేట్స్ కుదరకపోతే అసలు ఒప్పుకోలేదు. చాలామంది పేర్లు పరిశీలించినా.. చివరికి నాతోనే చేయించారు. దేశంలో దొంగలు పడ్డారు, రేపటి పౌరులు, దేవాలయం..ఇవన్నీ మామూలు సినిమాలు కాదు. టి. కృష్ణ గారి సినిమాలంటే నటనకు స్కోప్ ఉంటాయి. జీవితంలో ఆయనని ఎప్పటికీ మర్చిపోను” అని అన్నారు.

## 'ప్రాజెక్ట్ కే' ప్రభాస్ కాకుండా మరో ఇద్దరు హీరోలు?

తెలుగు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ప్రాజెక్ట్ ల్లో ప్రాజెక్ట్ కే ఒకటి. మహానటి దర్శకుడు నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా దీపిక పదుకునే హీరోయిన్ గా అమితాబచ్చన్ కీలక పాత్రలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ ఇటీవలే ప్రారంభం అయ్యింది. ఈ సినిమా టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్ అంటూ వార్తలు వస్తున్నాయి. ఆదిత్య 369 మరియు జగదేక వీరుడు అతిలోక సుందరి సినిమాల కలబోతే ఈ సినిమా అన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఈ సినిమా గురించి మీడియాలో జరుగుతున్న ప్రచారంతో సినిమాపై అంచనాలు పీక్స్ కు వెళ్తున్నాయి. తాజాగా ఈ సినిమా గురించిన మరో పుకారు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఆ వార్త నిజమే అయితే ఖచ్చితంగా ప్రాజెక్ట్ కే స్థాయి అమాంతం పెరగడం ఖాయం. ప్రభాస్ మాత్రమే కాకుండా ఈ సినిమాలో మరో ఇద్దరు యంగ్ స్టార్ హీరోలు కూడా కనిపించబోతున్నారు అనేది ఆ పుకార్ల సారాంశం.టాలీవుడ్ వర్గాల్లో మరియు మీడియా సర్కిల్స్ లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం ప్రాజెక్ట్ కే కథానుసారంగా అమితాబచ్చన్ కాంబోలో కీలక సన్నివేశాల్లో నటించేందుకు ఇద్దరు యంగ్ స్టార్స్ కావాల్సి ఉంది. బాలీవుడ్ మెగాస్టార్ కాంబోలో సన్నివేశాలు కనుక ఎవరో చిన్నా చితక నటులను పెట్టడం అనేది ఆయన స్థాయిని అవమానించినట్లుగ అవుతుందనే ఉద్దేశ్యంతో ఇద్దరు యంగ్ స్టార్ హీరోలను గెస్ట్ పాత్రల్లో నటింపజేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయట. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఆ ఇద్దరు హీరోలు కూడా మూడు నాలుగు రోజుల పాటు షూటింగ్ లో పాల్గొనాల్సి ఉంటుందని కూడా ప్రచారం జరుగుతోంది. మొత్తానికి ఆ పాత్రల తో సినిమా స్థాయి పెరుగుతుందని అంటున్నారు. టాలీవుడ్ లో నాగ్ అశ్విన్ కు సన్నిహితం అయిన వారు పలువురు హీరోలు ఉన్నారు. విజయ్ దేవరకొండ మరియు దుల్కర్ సల్మాన్ లను ఈ సినిమాలో నటింపజేస్తే ఎలా ఉంటుందనే టాక్ వినిపిస్తుంది. నవీన్ పొలిశెట్టిని కూడా ఈ సినిమాలో నటింపజేసేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని అంటున్నారు. వీరు మాత్రమే కాకుండా ఇతర భాషల హీరోలు కూడా ఆ పాత్రల్లో కనిపించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఆ పాత్రల విషయంలో దర్శకుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడు అనేది చూడాలి. ప్రస్తుతం కీలక సన్నివేశాల చిత్రీకరణ రామోజీ ఫిల్మ్ సిటీలో చేస్తున్నారు. ప్రభాస్ ఇప్పటికే పాన్ ఇండియా స్టార్ గా గుర్తింపు దక్కించుకున్నారు. ప్రాజెక్ట్ కే వల్ల గ్లోబల్ స్టార్ గా మారడం ఖాయం అంటూ అంతా నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.

శ్రీ బేతి సుభాష్ రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
గద్దం రవి కుమార్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza,
Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989